నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 3, అక్టోబర్ 2023 16 పేజీలు



- నీలగిరిలో పర్యటించిన మంత్రి కేటీఆర్
- మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సభలో కంటతడి పెట్టిన నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల



# కాంగ్రెస్‌తో కన్నీళ్లు, కష్టాలు..

## బీఆర్ఎస్‌తో సాగునీళ్లు..






నల్లగొండ టౌన్ అక్టోబర్ 2 ప్రభాతవార్త : కాంగ్రెస్ అంటే కన్నీళ్లు, కష్టాలు అని.. బీఆర్ఎస్ అంటే సాగునీళ్లు.. సంక్షేమం అని ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. రైతు బంధు కేసీఆర్ కావాలా? రాబంధు కాంగ్రెస్ కావాలా? అని ప్రశ్నించారు. తెలంగాణకు మొండి చెయ్యి చూపే బీజేపీ, మరోవైపు చెవిలో పువ్వులు పెట్టే కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. మంచిర్యాల జిల్లాలో పర్యటించిన మంత్రి కేటీఆర్ మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.


2 లో..

## రాష్ట్రంలో ఏర్పడ్డ ఎన్నికల వాతావరణం

- అభ్యర్థుల ఎంపికలు తలమునకులైన రాజకీయ పార్టీలు
- ఎన్నికల కసరత్తులో అధికారులు



భువనగిరి, ప్రభాతవార్త : శాసనసభ ఎన్నికలో త్వరలో జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 10వ తేదీ లోపల రానున్నదని వస్తున్న వార్తల కారణంగా తెలంగాణ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. రాజకీయ పార్టీలను అభ్యర్థుల ఎంపికలో తల మునకులై ఉన్నాయి. అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే 115 మంది అభ్యర్థులను ప్రకటించి ముందుంజలో ఉంది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తూ మొదటి జాబితా ప్రకటించడానికి సిద్ధమైంది. బీజేపీ పార్టీ పోటీ చేసే అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించి ఎంపికపై దృష్టి సారించింది.



2లో...

## కడుపునిండా సంక్షేమం..

# కంటిముందే అభివృద్ధి



- సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం
- సూర్యాపేటలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొన్న మంత్రి కెటిఆర్

ప్రభాతవార్త సూర్యాపేట : బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కడుపునిండా సంక్షేమం...కంటి ముంద అభివృద్ధి కొట్టొచ్చినట్లు కనపిస్తుందని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారని సంక్షేమ పథకాలన్ని అర్హులకు అందచేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు.

2లో...

# కాంగ్రెస్‌తో కన్నీళ్లు, కష్టాలు..

మొదటి పేజీ తరువాయి



నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లాలో రూ.1350 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మంత్రి జగదీశ్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తో కలిసి కేటీఆర్ రోడ్ షోలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఎన్జీ కళాశాలలో జరిగిన ప్రజా నివేదన బహిరంగ సభలో ప్రసంగించారు. మొండి చెయ్యి పార్టీని, చెవిలో పువ్వుపెట్టే పార్టీని నమ్మొద్దని మంత్రి కేటీఆర్ ప్రజలకు పిలుపు ఇచ్చారు. గతంలో 60 ఏళ్ల పాటు కరెంటు, నీళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ చావగొట్టిందని.. అమలు చేయడానికి వీలు లేని హామీలతో 6 గ్యారంటీలు ఇస్తుందని విమర్శించారు. 150 ఏళ్ల క్రితం నాటి కాంగ్రెస్ గ్యారంటీ ఎప్పుడో తీరిపోయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 24 గంటల కరెంటు ఇస్తున్న సీఎం కేసీఆర్ కావాలా? 3 గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని అన్నారు. ప్రధాని మోదీ ఎన్ని చెప్పినా ఉత్తి మాటలే అని.. రాష్ట్రానికి రావడమే తప్ప ఇచ్చింది.. తెచ్చింది ఏమీ లేదని విమర్శించారు.వారంటీ లేని పార్టీ గ్యారంటీలను నమ్ముదామా? అని ప్రశ్నించారు. పొరపాటునో గ్రహపాటునో కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే 3 గంటల కరెంటు గ్యారంటీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తే ఏడాదికి ఓ ముఖ్యమంత్రి రావడం గ్యారంటీ అని అన్నారు. ఆకాశం నుంచి పాతాళం వరకు కుంభకోణాలు జరగడం గ్యారంటీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే తానే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సభలో ప్రసంగిస్తున్న సమయంలో కంటతడి పెట్టుకున్నాడు. గత ఎన్నికల్లో ఒక పార్టీ నాయకుడు రెండు చేతులు ఉన్నోడే పని చేయని నాయకులు ఒక్క చెయ్యి ఉన్నోడు ఏం పని చేస్తాడని ఆయనకు ఓట్లు వేయవద్దని పదే పదే ప్రశ్నించడంతో నియోజకవర్గ నాయకులు ఆయనపై నన్ను బంపర్ మెజార్టీతో ప్రజలు గెలిపించారని ప్రసంగిస్తున్న సమయంలో కంటతడి పెట్టారు. వెంటనే మంత్రి జగదీష్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ భూపాల్ రెడ్డి వద్దకు వెళ్లి భుజం తట్టి సముదాయించారు.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలన లో రాష్ట్రం కరువు కాటకాలకు నెలువయిందని నల్గొండ నిజాం కాలం లోనే జిల్లా గాఉందన్నారు. ఇప్పుడు నల్గొండ అద్భుత పూల వనం గా మారిందని పేర్కొన్నారు. కెసిఆర్ దత్తతతో నల్గొండ నగరం పునర్నిర్మాణం జరిగిందని తెలిపారు. దళితులను కూడా మోసం చేసిన దరిద్రులు కొంగ్రెసొళ్ళు అని మండిపడ్డారు. తెలంగాణ వచ్చాక వరుసగా 18సార్లు పంటలకు నీరు అందించామని అన్నారు. ఏబీసీడీ లు రాకపోయినా ఐటీ శాఖా మంత్రి గా కోమటిరెడ్డి కోతలు కోసిండు అని మండి పడ్డారు. బిఆరెస్ ఎమ్మెల్యే లు, మంత్రులు రోజుకు 18గంటలు పనిచేస్తున్నారని తెలిపారు.ఐటి రంగంలో ప్రపంచ స్థాయి గుర్తింపు తెలంగాణకు వచ్చిందన్నారు. భారత్ ను పరిపాలించే సత్తా కెసిఆర్, కేటీఆర్ లకు ఉందని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో 12మంది బిఆరెస్ ఎమ్మెల్యే లు గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభలో స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నల్లగొండ భువనగిరి జడ్పీ చైర్మన్లు, బండ నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, నాగార్జునసాగర్, దేవరకొండ, తుంగతుర్తి, నకిరేకల్, కోదాడ, హుజూర్నగర్, మునుగోడు, శాసనసభ్యులు నోముల భగత్, రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, బొల్లం మల్లయ్య యాదవ్, సైదిరెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు పాల్గొన్నారు.











# రాష్ట్రంలో ఏర్పడ్డ ఎన్నికల వాతావరణం

మొదటి పేజీ తరువాయి

గెలిచే సెగ్మెంట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రకటించనున్నదని ఆ పాఈర్ట నాయకులు పేర్కొంటున్నారు. అభ్యర్థులను ప్రకటించిన అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పటికే వారు వారి నియోజకవర్గం ప్రచార కార్యక్రమాలను మొదలుపెట్టాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభివృద్ధి కార్యక్రమాల పేరుతో మహబూబ్‌నగర్, నిజమాబాద్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ములుగు జిల్లాలో సమ్మక్క, సారమ్మ పేరు మీద రూ.900ల కోట్లతో ఆదివాసీ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నిజమాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వస్తామని ధీమాతో జోష్ మీదున్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీముల గురించి ఆ పార్టీ నాయకులు గ్రామాల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి ముఖ్యమంత్రి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని, ఇక ఈ సారి కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు అడ్డుకోలేరని ఆ పార్టీ నాయకులు ధీమాతో ఉన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభలో ఇచ్చిన హామీలతో ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం ఏర్పడింది. మరో నాలుగు బహిరంగ సభలు ఉత్తర దక్షిణ తెలంగాణ జిల్లాలో ప్రధానమంత్రి సభలు ఏర్పాటు చేసినట్లు అయితే తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ నాయకులు భరోసా వ్యక్తం చేస్తున్నారు. ఇక అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకత్వం ముచ్చటగా మూడవసారి అధికారంలోకి వస్తామని చెప్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలోకి వస్తామని ఆశతో ఉన్నారని, తెలంగాణ ప్రజలు వారి ఆశలను అడియాసలు చేస్తారని పేర్కొంటున్నారు. బీజేపీకు డిపాజిట్లు కూడా రావని, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఎద్దేవా చేస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకు పోటీ చేయడానికి అభ్యర్థులే కొన్ని నియోజకవర్గాల్లో కరువయ్యారని విమర్శిస్తున్నారు. ట్విట్టర్ల వేదికగా మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ఒకరిపై ఒకరు తీవ్రమైన విమర్శలు చేసుకుంటున్నారు. ఆదివారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతి నివేదిక బహిరంగ సభలో రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ప్రగతి నివేదిక సభ ఎన్నికల సభగా మారిందని, అధికార పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మరోసారి తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రులు కోరారు. ప్రతిపక్షాలపై కేటీఆర్ దుమ్మెత్తి పోశారు. విమర్శలు, ప్రతి విమర్శలు బహిరంగ సభలు ప్రారంబోత్సవాలు శంకుస్థాపనలతో తెలంగాణ మొత్తం ఎన్నికల హీటెక్కింది. మరోవైపు అధికార యంత్రాంగం ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఈ నెల 3 నుండి సెంట్రల్ ఈసీ టీం రాష్ట్రంలో పర్యటించనున్నది. ఎన్నికల ఏర్పాట్లపై జిల్లాలో కలెక్టర్‌లు తల మునుకలై ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఎన్నికలు ఎప్పుడు జరిగినా జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్‌లు ఇప్పటికే ప్రకటించారు.

## ఖైదీలు శిక్షకాలంలోనే సంస్కారము, నైపుణ్యము పెంపొందించుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి





**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** ఖైదీలు శిక్షకాలంలోనే సంస్కారము, నైపుణ్యము పెంపొందించుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు కోరారు. సోమవారం 154వ గాంధీ జయంతి ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర కారాగాంలో గాంధీ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు పరివర్తన చెందిన మంచివైపు అడుగులు వేయాలన్నారు. మనిషి పుట్టుకతోనే ఎలాంటి నేరాలు చేయరని స్వార్థాలు, ఆవేశం పెరిగి చెడు వైపు పయనిస్తారన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ అహింసతోనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారన్నారు. అందువల్లనే సమాజానికి ముప్పు వాటిల్లకుండా మనుషులు జీవించాలన్నారు. నేడు ఖైదీలకు ఆర్టికల్ 21 ద్వారా స్వేచ్ఛాయుత వాతావరణంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.అంతేకాక జైల్లో ఖైదీలకు పునరావాసంతో పాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున వాటిని సద్వినియోగపరుచుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ జైలుకు వెళ్ళిన వారిని ఖైదీలుగా ముద్ర వేసి సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. ఖైదీలు జైలులో ఉన్నప్పుడు అది శిక్షగా కాకుండా తమలో ఆలోచనలకు పదును పెట్టి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఇక్కడ చదువుకోవడం లేదా నచ్చిన పని చేయడానికి అవసరమైన వాటినిగుర్తించి సమాజానికి సేవా జరిగేలా కృషి చేయాలన్నారు. మీరు ఖైదీలుగా విడుదలై ఏదైనా రంగంలో రాణించడానికి ప్రభుత్వపరంగా పథకాల ద్వారా తగిన సహకారం అందించేలా ఎంపిడిఓలకు, తాహశీల్దార్‌లకు ఆదేశాలు ఇస్తామనితెలిపారు. జిల్లా ఎస్‌పి కె.అపూర్వరావు మాట్లాడుతూ నేను ట్రైనింగ్ పీరియడ్‌లో భాగంగా అనేక జైళ్ళను సందర్శించాను ఎక్కడ ఇలాంటి సౌకర్యాలు లేవన్నారు. ఒక తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జైల్లో ఖైదీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. చంచల్‌గూడ జైల్లో ఉన్న సౌకర్యాలను చూసి నేనే ఆశ్చర్యపోయాను అన్నారు. నాబ్యాచ్‌మెట్స్ కూడా దేశం మొత్తం అన్ని జైలులను సందర్శించారు.ఖైదీలుగా మీరు జైళ్లో ఉన్నారంటే తెలిసో తెలియకో చేసిన తప్పుల కారణంగానే జైలు పాలయ్యారన్నారు. ఆ విధంగా మీరు కుటుంబానికి దూరం అయ్యారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపర్ ఇంటెండెంట్ లకావత్ దేవ్లా, 12వ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాస్‌రావు, న్యాయసేవా అధికారి దీప్తి, సబ్ జైలర్ శోభన్‌బాబు, నానాఫిషియల్ విజిటర్స్ మామిడి పద్మ, అల్లావుద్దిన్, గుండెబోయిన లింగయ్య, బెల్లి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై పెట్టిప కేసులను వెంటనే ఎత్తివేయాలిః ముvvా అరుణ్‌కుమార్

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 2ః*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సాగర్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ముvvా అరుణ్‌కుమార్ అన్నారు. సోమవారం హాలియాలో చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా గాంధీ విగ్రహానికి నివాళులర్పించి బస్టాండ్ ఎదురుగా ఒక్క రోజు నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబుపై కేసులను ఎత్తివేసి జగన్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలన్నారు. 40 సంవత్సరాలుగు తెలుగు ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించిన చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి జగన్ రాక్షసానందం పొందుతున్నాడని త్వరలోనే జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు ఉడుతూరి నర్సింహారెడ్డి, కొట్టే శ్రీనివాస్‌యాదవ్, మంద తిరుపతయ్య, పాతనబోయిన సైదయ్య, షేక్ జమీల్, సబ్బు బలరాంరెడ్డి, కంచర్ల వెంకన్న, తుమ్మురుకోటి వెంకన్న,



బండారు నారాయణ, బట్టు బిక్షంరెడ్డి, షాబుద్దీన్, ముత్తిరెడ్డి, ఉన్న పెద్దనారాయణ; కర్నె రమణారెడ్డి, దాసరి శ్రీను, లింగయ్య, ఈదయ్య, సక్కునాయక్, పంగా బిక్షం, ఉట్లపల్లి వెంకటయ్య, చంద్రమౌళి, జానీ, ఎల్లయ్య, సత్యనారాయణ, అక్కయ్యబాబు, అఖిల్, వేముల రామస్వామి, ముద్ర రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 2ః*

జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి కార్యక్రమాన్ని అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మందా సైదులు రావు గౌతమ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ శాంతి, అహింసా మార్గంలో రవి అస్తమించని బ్రిటిష్ పాలకుల నుండి భారతదేశానికి విముక్తి కలిగించి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో ముడావత్ రమేష్‌నాయక్, రమావత్ సంతోష్‌నాయక్, సికిలంమెట్ల నాగరాజు, ఏర్పుల వెంకటయ్య, షేక్ హన్నూ, వల్దాసు కొండలు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్‌సీఎం డిగ్రీ, అల్ఫా జూనియర్ కళాశాలలోః** హాలియా మున్సిపాలిటీలోని ఎమ్‌సీఎం డిగ్రీ, అల్ఫా జూనియర్ కళాశాలలో గాంధీ జయంతిని



సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ మంజులత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి గాంధీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కుక్కడాల సాయిప్రకాష్‌నేత, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఉత్తమ్ పద్మావతి రెడ్డి

*అనంతగిరి, ప్రభాతవార్త :*

టిపిసిసి ఉపాధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సోమవారం అనంతగిరి మండల గోండ్రియాలలో కాంగ్రెస్ సీనియర్ నాయ కులు మాగి లింగయ్య పెద్దకర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను, అదే విధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలకొండ కొటయ్య మరియు వడ్డే రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి గొండ్రియాల గ్రామ శాఖ గొట్టముక్కల బాబురావు మండల ప్రధాన కార్యదర్శి నెల్లూరి వెంకటప్పయ్య జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నెల్లూరి వినయ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏటుకూరి రమేష్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కలకొండ కోటేశ్వరరావు మండల ఎస్ ఎస్ యు ఐ అధ్యక్షులు మాగి నరేష్ చెన్నుపాటి పుల్లయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# పోటీ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం విఫలం

*నడిగూడెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త*

టిఎస్‌పిఎస్‌సి నుంచి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజి పరీక్షలను సక్రమంగా నిర్వహించకపోవడంతో నిరుద్యోగ అభ్యర్థులు ఎంతగానో నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులన్ని భర్తీ చేయకపోవడం అన్యాయయమన్నారు. నిరుద్యోగ భృతి అందించడంలో ఇచ్చిన హామీ నిలుపుకోలేదన్నారు. టిఎస్‌పిఎస్‌సి పరీక్షల రద్దు కారణంగా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని

# మహనీయుల ఆశయ సాధనలో యువత

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త*



మహనీయులు చూపిన దారిలో నడిచి ఉన్నత లక్ష్యాన్ని అధిరోహించిన గ్రామానికి చెందిన గాదె వంశీధర్ కృషి గ్రామ యువతకు ఆదర్శమని యువనేత రమేశ్ గౌడ్ అన్నారు.ఇటీవలి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పట్టాను పొందిన మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామా నికి చెందిన గాదే వంశీధర్‌ను గ్రామ యువనాయకుడు మాదగోని రమేశ్ గౌడ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఉన్నతవిద్యావంతుల భావాలు గన్నులోని బుల్లెట్లకంటే వేగంగా ప్రజల మనసులకు యెుచ్చుకుపోయి ప్రజలను చైతన్య పరుస్తాయని ఆయన అన్నారు.కార్యక్రమంలో గ్రామ యువత వాడపల్లి నవీన్, దినేష్, లింస్వామి, శివ, రాము పాల్గొన్నారు.

# బహిరంగంగా తిరగలేని దుస్థితి బిఆర్‌ఎస్‌ది - శాంతి కుమార్

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త*



ముందస్తు అరెస్టులతో, బెదిరింపులతో విపక్షాలను, జనం తరపున మాట్లాడే పోట్లాడే నాయకులను కట్టడి చేయకుండా బహిరంగంగా తిరగలేని దుస్థితి బిఆర్ఎస్ పార్టీదని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతికుమార్ ఆరోపించారు.మంత్రి కేటీఆర్ నల్లగొండ జిల్లా పర్యటన నేపథ్యంలో శాంతి కుమార్ మరియు పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలిస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులు, బెదిరింపులు లేకుండా పర్యటన చేయలేని దుస్థితి బిఆర్ఎస్ పార్టీదని ప్రజలకు అర్థమవుతుందని అన్నారు.ఇది కేవలం శ్యాంపిల్ సర్కారని, దళితులకు 3 ఎకరాల భూమి, బి సి బంధు, రైతు రుణమాఫీ, గృహలక్ష్మి, దళితబంధు, గ్రూప్ -1 లాంటివి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఎద్దేవా చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్‌పి నాయకత్వంలో పార్టీ బలపడుతోందని, బిఆర్ఎస్ సర్కార్ భయపడి అరెస్టులు చేయిస్తుందని వీటితో బిఎస్‌పి అధికారంలోకి రావడాన్ని ఆపలేరని అన్నారు.అరెస్టయిన వారిలో బహుజన సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చిరుమర్తి ఆంజనేయులు, చెర్కుపల్లి చందులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త*



అనారోగ్యంతో మృతి చెందిన కొండపాకగూడెం గ్రామానికి చెందిన జీడిమడ్ల శ్రీనివాస్ రెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ సోమ వారం మృతుని పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు.

# పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

*చిట్యాల, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*



మధ్యాహ్న భోజన కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం భోజన కార్మికులు చేపట్టిన సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనంగా రూ. 26వేలు చెల్లించాలని కోరారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన నాటినుండి నేటి వరకు జీవో 8 ప్రకారం ఏరియాస్‌తో సహా చెల్లించాలని అన్నారు. కొత్త మెనూను టిఫిన్ బడ్జెట్ కేటాయించాలని, విద్యార్థులకు ఇచ్చేగుడ్లకు అధనంగా బడ్జెట్ కేటాయించాలని గ్యాస్ సబ్సిడీ ఇవ్వాలని మెను చార్జీలు పెంచాలని కోరారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని స్థానిక రాజకీయ వేధింపులు ఆపాలని, వంట షెడ్లు, వంట పాత్రలు, మౌలికవసతులు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకురాలు మేడి హంస, అవుల అనసూయ, నోముల విజయ, అంతటి పద్మ, గాదె జయమ్మ, జిట్లా మల్లమ్మ, అవిశెట్టి సత్తమ్మ, ఏర్పుల లక్ష్మమ్మ, జిట్ట మనీల, వాణి, దూడల అలివేలు, ధనమ్మ, అరుణ తదితరులు ఉన్నారు.

# ఎల్‌ఓసి చెక్కు అందజేత

*చిట్యాల, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*



మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డుకు చెందిన శ్రీరామ వెంక టయ్య కూతురు శ్రీరామ జ్యోతి అనారోగ్యంకి గురై నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నారు. వైద్య ఖర్చునిమిత్తం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కోరగా వైద్య సహాయ నిమిత్తం రూ. 1లక్షా 50వేలు ఎల్‌ఓసి చెక్కును మంజూరు చేయించారు. చెక్కును మున్సిపల్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్యలు వెంకటయ్యకు అందజేశారు. ఈకార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, వార్డు సభ్యులు బెల్లీ సత్తయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, లారీ అసోసియేషన్ అధ్యక్షులు జగిని బిక్షం రెడ్డి, కోనేటి కృష్ణ, జిట్ట బొందయ్య, రుద్రవరం యాదయ్య, దాసరి నరసింహ తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎంపి కోమటిరెడ్డి రూ. 70వేల సాయం

**తిప్పర్తి, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** తిప్పర్తి మండలంలో వివిధ కారణాలతో చనిపోయిన రెండు కుటుంబాలకు భువనగిరి ఎంపి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.70వేల సాయం చేశారు. రాజుపేట గ్రామ పంచాయతీలో సుంకిశాల నాగరాజు మృతిచెందగా వారి కుటుంబానికి రూ. 50వేలు మామిడాలలో కొత్తపల్లి లాజర్‌కు రూ. 20వేలు స్థానిక పార్టీ నేతల ద్వారా సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షులు జూకూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బద్దం సుధీర్, రాజుపేట ఎంపిటిసి బత్తిని మట్టయ్యగౌడ్, తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లె ఎల్లయ్య, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జానకీ రాములు, శౌరి వార్డు మెంబ ర్లు సూరారం సైదులు, మల్లేష్,అమృత, గ్రామశాఖ అధ్యక్షులు వాడాల వెంకన్న, మంగళ్‌పెల్లి రవి, గ్రామశాఖ యూత్ అధ్యక్షులు బత్తినిశంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్, వెంకన్న, పల్లపంజి, గుప్త లక్ష్మారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు ఇరగదిన్నె సాలయ్య పాల్గొన్నారు.



# జాతిపితకు ఘన నివాళులు

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మగాంధీ 154వ జయంతి వేడుకలను సోమవారం పట్టణంలో పలు రాజకీయ పార్టీలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాత మండల పరిషత్ కార్యాలయంలో, గాంధీ పార్క్‌లో ఉన్న గాంధీ విగ్రహాలకు లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ..రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలని కోరారు. వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, నీల సత్యనారాయణ, గరనే కోటేశ్వరరావు, ఇమ్మడి రమేష్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి వెంకటేశ్వరరావు, గరినే శ్రీధర్ ఒరుగంటి కిట్టు, గరిడేపల్లి లక్ష్మణరావు, మేళ్లచెరువు కిషోర్, వంగవీటి శేఖర్, వంగవీటి శ్రీను, రవి కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**-పట్టణ టిడిపి ఆధ్వర్యంలో**

గాంధీ పార్కులో గాంధీ విగ్రహానికీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒరుగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు ఆ మహాత్ముని ఆశయాలను సాధించాలన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలో..గాంధీజీ విగ్రహానికీ బిఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర



పోరాటంలో బ్రిటిష్ వారిని ఎదిరించిన జాతిపిత మహత్మగాంధీ ఆశయ సాధన, గాంధీజీ కలల కన్నా గ్రామ స్వరాజ్యం కోసం పాలకుల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, తిరిపిశెట్టి సుశీల రాజు, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కొమర గిరి రంగారావు, రామినేని సత్యనారాయణ నెమ్మది దేవమని ఆర్ఓ విజయేందర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ యదగిరి పార వీరయ్య, మున్సిపల్ అధికారులు, రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు జనపనేని కృష్ణారావు, సాతులూరి గురువయ్య, వేమూరి సురేష్, ఐటిడిపి నాయకులు వివేక్ తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో ఘనంగా గాంధీ జయంతి

నడిగూడెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మండలకేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన ఆశయాలన సాధించాలన్నారు.మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో స్థానిక గాంధీపార్కులో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మహాసభ మండల అధ్యక్షుడు నూనె నాగన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య ఉద్యమంలో అహింసాసిద్ధాంతంతో గాంధీ నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండు శ్రీనివాస్, ఎంపిడిఒ ఎర్రయ్య, ఎంపిఒ లింగారెడ్డి, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమాం, ఆర్యవైశ్యసంఘం నాయకులు వెంకటరత్నం, వందనపు మోహన్‌రావు, భువనగిరి ఉపేందర్, రమణరావు, కె.వెంకటేశ్వర్లు, సూర్యప్రకాష్‌రావు, దివ్వెల శ్రీనివాస్, అప్పారావు, బిఆర్ఎస్ నాయకులు పడేటి చంద్రయ్య, ఖలీల్అహ్మద్, దాసరి శ్రీనివాస్, సుధాకర్, కాకాని సతీష్, సైదులు, బొల్లం శ్రీనివాస్, జలీల్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టో బ్రోచర్లను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు సంక్షేమ పథకాల మేనిఫెస్టో బ్రోచర్లు సోమవారం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఈ ఆరు పథకాలను అమలు చేస్తామని బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటామన్నారు. రేపు జరగబోయే ఎన్నికల లో 70సీట్లు గెలుచుకొని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటామని ప్రజలందరూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపు తున్నారని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆమే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పారా సీతయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు కౌన్సిలర్ గంధం యాదగిరి కర్రీ సుబ్బారావు, పిడతల శ్రీనివాస్ కాంపాటి శ్రీనివాస్, కోండల్ రెడ్డి, రజనీకాంత్ బాగ్దాత్, పాలూరి బాల్‌రెడ్డి, సైదా నాయక్, గురుమూర్తి, సుధాకర్, అలీ సాయి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి: వెంపటి వెంకటేశ్వరరావు

అనంతగిరి, ప్రభాతవార్త :



స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో అహింసా సిద్ధాంతం ద్వారా సత్యా గ్రహాలు చేపట్టి బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమికొట్టడంలో గాంధీజీ చేసిన ఉద్యమం చిరకాలం చరిత్రలో నిలిచిపోతుందని ఆర్యవైశ్య మహాసభ రాజ కీయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని వాయిల సంగవరం గ్రామంలో మహాత్మాగాంధీ విగ్రహానికీ పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ..గాంధీ మహాత్ముని ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు ముందుండాలని అహింసా సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేరళ్ళ సైదులు, వీరబోయిన సైదులు, ఎం వెంకటయ్య, గద్దె శీను కన కయ్య, అంజయ్య, వీరయ్య, వెంకటి వీరబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కోదాడరూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఐజేయు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి కోరారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపు మేరకు సోమవారం కోదాడలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు ఎంతో కృషి చేశారని, వారందరికీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అలాగే జర్నలిస్టులపై అక్రమ కేసులను పెట్టేవారిపట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ రాజీలేని పోరాటం చేస్తుందని ఈసందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ ధర్నాలో యూనియన్ సభ్యులు బాదే రాము, సలిగంటి మురళి, పల్లపు శ్రీనివాస్, దశరథరెడ్డి లంకెల, కోటా రాంబాబు, పడిశాల నాగరాజు, మోహన్, సలిగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహాత్నగాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు.

# జీవో నెంబర్ ఎం.ఎస్ 142 రద్దు చేయాలి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

వైద్య ఆరోగ్య శాఖలో హేతుబద్ధీకరణ పేరుతో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ కార్యాలయాల ఎత్తివేత, సిబ్బంది బదిలీలకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఎంఎస్ 142ను బేషరతుగా రద్దు చేయాలని 142 జీవో రద్దు కమిటీ సూర్యాపేట జిల్లా ప్రతినిధులు కోదాడ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికీ పూలమాలలు వేసి అనంతరం విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 142 జీవో రద్దు కమిటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ 142 జీవోతో వైద్య ఆరోగ్యశాఖ ఉనికి కోల్పోతుందన్నారు. ప్రజల ఇంటి ముంగిటకు ఆరోగ్యసేవలు అందిస్తున్న శాఖను నిర్వీర్యం చేయడం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 142 జీవో రద్దు స్టీరింగ్ కమిటీ నాయకులు యాతాకుల మధుబాబు, అంజయ్య మాట్లాడుతూ..ప్రభుత్వం ఆరోగ్యశాఖలో ఇటువంటి జీ.వో గొడ్డలి పెట్టని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

నడిగూడెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



రాష్ట్ర పిఆర్‌టియు అసోసియేట్ అధ్యక్షుడిగా స్థానిక ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంటుగా పనిచేస్తున్న సామినేని శ్రీనివాసరావును ఎన్నిక చేశారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, కమలాకర్ రావులు జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. గతంలో శ్రీనివాసరావు నియోజక వర్గంలోని పలు మండలాల, జిల్లా స్థాయి పిఆర్ టియు సంఘంలో బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఆయన ఎన్నిక కావడంతో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు పిఆర్‌టియు నాయకులు హర్షం ప్రకటించారు.

# నివాళులర్పించిన నాయకులు

నడిగూడెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

నడిగూడెం మాజీ సింగిల్‌విండో చైర్మన్ బూతుకూరి పెద్దవెంకట్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని మండలంలోని రామాపురం గ్రామంలో సోమవారం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకట్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు. సింగిల్ విండో చైర్మన్‌గా రైతుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు నర్సిరెడ్డి, సురేష్, మధుబాబు, వీరస్వామి, చినకోటిరెడ్డి, రామారావు, వీరాంజ నేయులు, సందీప్, కొండల్‌రావు, రమేష్, రంగన్న, వెంకన్న, కొల్లు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ప్రచారం చేస్తున్న గాజుల సుకన్య శ్రీనివాస్

*నకిరేకల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో సోనియా గాంధీ ప్రకటించిన 6 పథకాలతో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డును నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య శ్రీనివాస్ ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పన్నాల రంగమ్మ, జిల్లా కార్యదర్శి బండగోర్ల సుజాత, టౌన్ ఉపాధ్యక్షురాలు దీకొండ ధనమ్మ, సుచరిత తదితరులు ఉన్నారు.

## గుండ్రాంపల్లిలో "బతుకమ్మ" పాట చిత్రీకరణ

*చిట్యాల రూరల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త*



తెలంఆణలో పెద్ద పండుగంటే బతుకమ్మే, ఊరువాడా ఏకమై ప్రతి ఏడాది ధూం..ధాం..గా ఈ పండుగను నిర్వహిస్తారు.ప్రవాస తెలంగాణ ప్రజలు కూడా చాలా అట్టహాసంగా ఈ పండుగను నిర్వహించుకుంటారు.ప్రతి ఏడాది బతుకమ్మపై ప్రత్యేక పాటలు విడుదలవుతూనే ఉన్నాయి.ఈ ఏడాది అక్టోబర్ 14 నుండి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా ఘనంగా జరుగనుంది.ప్రకృతిని ఆరాధించే ఈ పూల పండుగ జనం మధ్యన స్నేహభావం, ఆత్మీయత అనుబంధాలు పెంపొందిస్తుంది.జానపద చారిత్రకమైన పలు సామాజిక అంశాల పరమార్థాన్ని తెలుపుతాయి.ఇంతటి విశిష్టత ఉన్న పండుగల గొప్పతనంపై .. జానులైరి యూట్యూబ్ ఛానల్ వారి ఆధ్వర్యంలో రచయిత తాడూరి రాజు రాసిన, మమత స్వరకల్పనలో జానులైరి కొరియోగ్రాఫి , దర్శకత్వంలో రూపొందించిన "బతుకమ్మ " పాట లఘు చిత్రీకరణను నిర్వాహకులు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ చెరుకు మధుసుదన్ గౌడ్-మాధురి దంపతులు సోమవారం ప్రారంభించారు. ఈ పాటను చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని వివిధ లోకేషన్లలో అందంగా చిత్రీకరించారు.బృందం సభ్యులు పాటలు పాడుతూ, గ్రామస్తులతో కలిసి పూలతో పేర్చిన బతుకమ్మలను ఊరేగించారు. పాట చిత్రీకరణకు బతుకమ్మ ఆడుతూ కోలాటం వేశారు.తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే ఈ పండుగకు 'బతుకమ్మ' పాట మరింత శోభను తీసుకొస్తుందని వారు పేర్కొన్నారు.ఈ వీడియో చిత్రాలను నిర్మించి జానులైరి యూట్యూబ్ ఛానల్ లో నిక్షిప్తం చేస్తున్నారు.ఈ చిత్రీకరణలో కెమెరామెన్ అరుణ్, బృందం సభ్యులు రాజేష్, దీపక్, మహేశ్, హరి, అంజలి, స్యాండి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రవాస్ యోజన కార్యక్రమం

*పెద్దవూర, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిజెపి మండలాధ్యక్షులు ఏరుకొండ నరసింహ ఆధ్వర్యంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కంకణాల శ్రీధర్‌రెడ్డి, నాగార్జున సాగర్ భారతీయ జనతా పార్టీ ఇన్‌చార్జీ శ్రీమతి కంకణాల నివేదితరెడ్డి ప్రవాస్ యోజన మండల ఇన్‌చార్జ్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు పార్టీ నాయకులతో, కార్యకర్తలతో పార్టీ బలోపేతం కొరకు మండల కమిటీ, వివిధ మోర్చాల కమిటీ శక్తి కేంద్ర ఇన్‌చార్జీలతో బూత్ అధ్యక్షులు పటిష్టం చేయడం చాలా అవసరం అన్నారు. ప్రతి కార్యకర్త ఈమూడు నెలలు పార్టీకి సమయం ఇచ్చి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అనంతరం పిన్నవూర గ్రామపంచాయతీ నుండి టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్ ్టలో చేరడం జరిగింది. ఈ కర్యాక్రమంలో ప్రధాన కార్యదర్శులు చిట్టిమల్ల సరేష్, పల్లెబోయిన ఆంజనేయులు, ఉపా ధ్యాక్షులు బెజవాడ పెద్దయ్య, బిజెపి సీనియర్ నాయకులు సల్వాది గోవింద్, మోర్చా అధ య్క్షులుగా గంగా, ఖమ్మంపాటి రవి, నులక వెంకట్‌రెడ్డి, యువ మోర్చా ఉపాధ్యాక్షులు చిట్టిమల్ల శివ, గుండాల దిల్‌రాజ్, మహిళా మోర్చా ప్రధాన కార్యదరి ్శ ఏరుకొండ పద్మ, బూత్ అధ్యక్షులు కట్టెబోయిన అంజియాదవ్, రమావత్ శ్రీరాములు, రమావత్ శంకర్‌నాయక్, కర ్ణ వెంకట్‌రెడ్డి, మద్దిమడుగు సత్యం, రామకృష్ణ, స్వాతి, పల్సూర్ రవి, ప్రసాద్‌నాయక్, రమావత్ మొగులయ్య, లోకేష్, సుమన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి

### ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం మహాత్ముడికి ఇచ్చే ఘనమైన నివాళి అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నేటి యువతరం నడవాలని, అహింసామార్గంతోనే స్వాతంత్ర్య తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత గాంధీ మహాత్ముడేనన్నారు. సత్యం అహింసా, ధర్మం, మార్గాలలో నడిచిన బాపూజీ కుల మతవర్గ విభేదాలులేని అభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలలు కనటమే కాకుండా అందుకు కృషి చేస్తూ అమరులయ్యారన్నారు. నేటికి ప్రపంచ వ్యాప్తంగా



కొలుచుకుంటారన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చే 6 గ్యారెంటీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 2:*

కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఇస్తున్న 6 గ్యారెంటీ స్కీంలను ప్రజల్లో చైతన్యం కల్పించాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం హాలియాలోని పాత ఐటీఐలో అనుముల మండల, హాలియా మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమీక్షసమావేశంలో పాల్గొని మాట్లా డుతూ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇప్పటికే ప్రజలకు అవసరమ్యే 6 స్కీములను ప్రకటించిందని వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడాలన్నారు. బీఅర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచడంలో విఫలమైందని విమరిశ్ంచారు. ఎన్నికల సమయంలో మరోసారి బీఅర్ఎస్ ప్రజలను మోసగించేందుకు చూస్తుందని ప్రజలు చైతన్యవంతంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, మండల



పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, కౌన్సిలర్లు గౌని సుధారాణి, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, రిక్కల సుధాకర్‌రెడ్డి, కోట నాగిరెడ్డి, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుపాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడానికే రూ.5ల భోజనం

### -కేతావత్ లాల్ నాయక్ ఫౌండేషన్ సేవా నిరతి
### -సమాజానికి సేవా చేయాలని నిశ్చయించుకున్న కేతావత్ లాలూనాయక్

*దేవరకొండ, ప్రభాతవార్త :*



పేదల ఆకలి తీర్చడానికి రూ.5కే భోజనం సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, దేవరకొండ నియోజకవర్గం నాయకులు కేతావత్ లాలునాయక్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద కేతావత్ లాలునాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూ.5ల భోజన పథకాన్ని స్థానిక బిజేపీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లాలునాయక్ మాట్లాడుతూ .. పేద ప్రజల ఆకలిని తీరుస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. దేవరకొండ పట్టణానికి చుట్టూ ఉన్న గ్రామాలతో పాటు ఆయా ప్రాంతాల నుండి వ్యాపారాల నిమిత్తం ప్రజలు వస్తుంటారని, వాళ్ళు భోజనం చేసేందుకు వందల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని, వీరితో పాటు అనేకమంది పేద ప్రజలు రూ.5కే భోజనం కడుపు నింపుతుందనే ఉద్దేశ్యంతో కేతావత్ లాలునాయక్ ఫౌడేషన్ ఆధ్వర్యంలో రూ.5లకే భోజన పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. రూ.5కు పప్పు, కర్రీ, సాంబార్, పెరుగుతో భోజనం ఇంట్లో తిన్నట్లుగానే ఉంటుందని పేర్కొన్నారు. అక్టోబర్ 2న మహాత్మగాంధీ లాల్ బహదూర్‌శాస్త్రీ పుట్టినరోజు సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని వెల్లడించారు. ప్రజల కోసం రూ.5కే భోజనం నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంకురి నరసింహా, పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య, బీజేపీ సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, బీజేపీ కార్యదర్శి గోపినాథ్, దర్శనం వేణు, వసుకుల సుధాకర్, పగిళ్ళ సాగర్, జల్దా భాస్కర్, సముద్రాల సహదేవు, చండీశ్వర్, నీల ఇందిరాయ, మాధవి, వెంకన్న, ఆదిత్య, శ్రీను, రాజు, పాల్గొన్నారు.

## బొడ్డు శ్రీను, శ్రీశైలంల మృతి బాధాకరం

### -మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

*చింతపల్లి, ప్రభాతవార్త :*

బొడ్డు శ్రీను, సన్నాయిల శ్రీశైలం ల మృతి బాధాకరం అని మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండల నసర్లపల్లి గ్రామానికి చెందిన బొడ్డు శ్రీను, సన్నాయాల శ్రీశైలం ఇటీవల మృతి చెందగా సోమవారం బాలునాయక్ వారిచిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనవెంట పీసీసీ నాయకుల సిరాజ్ ఖాన్, డీసీసీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల గిరి మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభుషణం, సింగిల్విండో చైర్మన్ వెంకటయ్య, స్థానిక ఎంపీటీసీ కిష్టమ్మ రాములు, మాజీ జడ్పీటీసి హరి నాయక్, చింతపల్లి ఎంపీటీసీ సదానందం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, సూర్యతండా సర్పంచ్ నారాయణ, ఎన్ ఎన్ కార్యదర్శి యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు కుమార్ నాయక్, గిరి. సలీం, వెంకట్‌రెడ్డి, గర్లపాటి వెంకటయ్య, మెండే శ్రీశైలం విజయ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, గ్రామశాల అధ్యక్షుడు రాజు యాదవ్ రాములు, నల్ల కాశయ్య వెంకటయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపం వద్ద అన్నదానం

*బీబీనగర్, అక్టోబర్ 2 పభాతవార్త*



బీబీనగర్ మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్ ఆద్వర ్యంలో గోల్డెన్ యూత్ గణపతి మండపం వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధ మండల కో-ఆర్డినేటర్ బొక్క జైసాల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, మంచాల రవికుమార్, ఎండి.దస్తగిరి, నారగోని మహేష్, గోళి సంతోష్‌రెడ్డి, ఎలుగుల నరేందర్, కాసుల రఘునందన్, అమృత శవకుమార్, రొడ్డ శ్రీను, నెల్లూట్ల శ్రీశైలం, మంగ లింగేష్, అంజి, రవి, రామాంజనేయులు, శ్రీధర్, శ్రీనివాస్, అస్గర్ అలీ, ఎండి.మస్తాన్, సోమా శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు, బాల్‌రెడ్డి, సంతోష్, పాషా, మిట్టు తదితరులున్నారు.

నల్లగొండ వార్త

# కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి



కట్టంగూర్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని మండల కాంగ్రెస్‌పారీ ్ట అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరిలు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో కా ంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పలువురు నాయకులు గాంధీజీ చిత్రపటానికి ఎపూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసంద్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ అడుగుజాడలలో నేటి యువతరం నడవాలని, అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత గాంధీమహాత్ముడేనన్నారు. సత్యం, అహింసా, ధర్మం, మార్గాలలో నడిచిన బాపూజీ కుల,మతవర్గ విభేదాలు లేని ఆభివృద్ధి చెందిన భారత దేశాన్ని కలలు కనటమే కాకుండా అందుకు కృషి చేస్తూ అమరుల య్యారన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాద లింగస్వామి, నాయకులు పుట్టా నర్సింహారెడ్డి, పెద్ది యాదగిరి, కొంపెల్లి యాదయ్యగౌడ్, మిట్టపల్లి శివశంకర్, రెడ్డిపల్లి వీరస్వామి,పొలిశెట్టి వెంకటేశ్వర్లు, గుండు పరమేష్, బుచ్చాల వెంకన్న, చెరుకు సైదులు, కనుకుల ధర్మారెడ్డి, దార బిక్షం, బూరుగు శ్రీను, మర్రి రాజరత్నం, గంజి శంకర్‌ప్రసాద్, ఊట్కూరి శ్రీను,గోశిక అంజన్‌కుమార్, కాపుగంటి నరేష్, గూనల లింగయ్య, ఐతగోని మల్లిఖార్జున్, ఐతగోని సైదులు, కానుగు లక్ష్మీనారాయణ,చిక్కుల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే అంధకారమే

## వారి మాటలు వారంటీ,గ్యారంటీలేని మాయమాటలు

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కట్టంగూర్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిలో నిలిపామని, పల్లెల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సమవారం మండలంలోని పామన్‌గుండ్లలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పిట్టంపల్లిలో రూ.33లక్షల వ్యయంతో నిర్మించనున్న పిట్టంపల్లి-బాదగూడెం బిటి రోడ్డు నిర్మాణ పనులకు, పరడలో రూ.3.50కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎపి లింగోటం-పరడ బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. వారంటీ, గ్యారంటీ లేని కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు.సాగుకు మూడు గంటలు చాలన్న ఆ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం మళ్లీ అంధకారంలో కూరుకుపోతుందన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ గోస పడతామని తెలిపారు.రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మళ్లీ సీఎం కావాలన్నారు. మూడోసారి నకిరేకల్ ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే చిరుమర్తి హామీ నిచ్చారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆదరించా లన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ నూక సైదులు,మండల కోఆప్షన్‌సభ్యులు షేక్ జానిపాష, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ(బాబు), గౌరవాధ్యక్షులు ఎడ్ల పురుషోత్తంరెడ్డి, సర్పంచులు పుట్ట సృజనా వెంకట్‌రెడ్డి, చిన్నపాక పరశురాములు, పనస సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డె ఎసి సైదిరెడ్డి,చెరుకు నర్సింహ, కత్తుల దేవేందర్, చీర రవికుమార్, పల్నాటి నరేందర్‌రెడ్డి, గండమల్ల పురుషోత్తం, గండమల్ల సుమలత రామస్వామి, పులిగిల్ల వెంకన్న,గాదెపాక కన్నయ్య.కంభంపాటి కవితనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

చింతపల్లి అక్టోబర్02, ప్రభాతవార్త :


అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి శాంతా కుమారి అన్నారు. చింతపల్లి మండలం కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె సోమవారం నాటికి 22వ రోజుకు చేరింది. గాంధీ జయంతి సందర్భంగా సమ్మెలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెను ఉద్దేశించి శాంతాకుమారి మాట్లాడుతూ .. కేసిఆర్ ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులు పట్ల అవలంభిస్తున్న పక్షపాత దోరణి విడనాడి వారు కోరుకుంటున్నటువంటి సమాన పనికి సమాన వేతనం అనే డిమాండ్‌ను నెరవేర్చాలని కోరారు. అంగన్‌వాడీల ఉద్యోగులు 22 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు. సమస్యలు పరిష్కారం చూపకుంటే రాబోయే రోజుల్లో ఏఐటీయూసీ, సీఐటీయూలా ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తా రోకోలు చేస్తామని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ జిల్లా ఉపాధ్యక్షుడు రమాదేవి, సరిత, అంజలి, యాదమ్మ, శోభ, నిర్మల, రమణ, స్వరాజ్యం, వీణ, వెంకటమ్మ, పద్మ, భక్కమ్మ, విజయ, లక్ష్మి, అలివేలు, లలిత, కౌసల్య, యాదమ్మ, పద్మ, శారద, పుళ్లమ్మ, విఘ్నేశ్వరి, జయమ్మ, వీణ, శోభారాణి, రజిత, సులోచన, తదితరులు పాల్గొన్నారు.



# మహాత్ముని అడుగు జాడల్లో నడవాలి

## -మంచికంటి ధనుంజయ

చింతపల్లి, అక్టోబర్ 02,ప్రభాతవార్త ::



భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మగాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సాయిసన్నిధి (సాయిబాబా దేవాలయం) చైర్మన్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు మంచికంటి ధనుంజయ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం కేంద్రంలో చౌరస్తా వద్ద మహాత్మగాంధీ 154వ జయంతిని సందర్భంగా మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అహింసతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహా గొప్ప మేధావి మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తెరేటిపల్లి రాములు, వూరె కృష్ణయ్య, ఊరే శ్రీనివాస్, సముద్రాల నగేష్, వందనపు ఆంజనేయులు, వాస భిక్షమయ్య, యాదయ్య, ప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సత్తయ్య మృతి బాధాకరం

దేవరకొండ (రూరల్) 02 ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన ఉప్పల్ సర్పంచ్ వట్టిపల్లి పాండుగౌడ్ తండ్రి సత్తయ్య మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. సోమవారం నాడు కొండభీమనపల్లి గ్రామానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్తయ్య మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పిసిసి నాయకులు సిరాజ్‌ఖాన్, దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి' కొర్ర రాంసింగ్ నాయక్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు కుమార్, ఎర్ర నగేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, హరిలాల్ నాయక్, చందర్, తిరుపతయ్య, వెంకటయ్య, మదనరావు, కోట్ల వెంకటయ్య, భాస్కర్‌రెడ్డి, పాండు, అంజి యాదవ్, బొడ్డుపల్లి సత్యం, కడారి శంకర్ తదితరులు ఉన్నారు.

# కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి

## కానిస్టేబుట్ మృతికి సంతాపం తెలిపిన ఎస్‌పిఎఫ్ సిబ్బంది



నాగార్జునసాగర్, అక్టోబర్ 02, ప్రభాతవార్త: గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో సోమవారం చోటు చేసుకుంది. నాగరాజు కానిస్టేబుల్ మరణ వార్త తెలిసిన అధికారులు సిబ్బంది అతని కుటుంబానికి సంతాపం తెలిపారు. కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన తెలుసుకొని కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానిక డ్యాం ఎస్‌పిఎఫ్ ఆర్ఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం 2018లో ఉద్యోగంలో చేరిన ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ కె.నాగరాజు డ్యాంపై విదులు నిర్వహిస్తుండగా చాతిలో నొప్పి రావడంతో ఆవిషయం గమనించిన సిబ్బంది హుటాహుటిన స్థానిక కమలా నెహ్రూ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు వైద్య సేవలు అందిస్తుండగా కొద్దిసేపటికి గుండెపోటుతో మృతి చెందినట్లు వారు తెలిపారు. కానిస్టేబుల్ నాగరాజు స్వస్థలం, నేరుడుచర్ల గ్రామం సూర్యాపేట జిల్లాకు చెందినవారు. ఇటీవల కాలంలో అతనికి వివాహం జరిగినట్లు తెలిపారు. అతని మరణవార్త కుటుంబ సభ్యులకు తెలుపగా వారు హుటాహుటిన సాగర్ చేరుకొని మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

దేవరకొండ, ప్రభాతవార్త :

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం 154వ గాంధీ జయంతి, 119వ లాల్ బహదూర్‌శాస్త్రీ జయంతి వేడుకలను స్థానిక గాంధీబజార్‌లో ఉన్న గాంధీ విగ్రహనికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి ఎన్‌వీటీ సభ్యులతో అధ్యక్షుడు కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. స్వాతంత్ర్యం సమరయోధుల ఆశయాలను నెరవేర్చాలని, ముఖ్యంగా యువత ముందుండాలని, అహింస మార్గాన్నించుకుని దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులను వారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు ముందుండాలని ఈ సందర్భంగా వారన్నారు. అనంతరం జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, బత్తుల అమర్, వై.ఎస్.కరుణాకర్, భాస్కర్‌రెడ్డి, తాళ్ళ సురేష్, వంగూరు వెంకటేశ్వర్లు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి సలీం, భాస్కరాచారి, పొట్ట రాములు, సత్యం, కరాట మాస్టర్ శ్రీను, మోసిన్, డ్యాన్స్ మాస్టర్ జగన్, నాగరాజు శివ, మల్లేష్, కృష్ణ, సాయి, నారీ, రిషి, కళాకారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**చిట్యాలరూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త**
జాతిపిత మహాత్మాగాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ, వివిధ పార్టీల కార్యాలయాల్లో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రత్నం పుష్పమ్మ నరసింహ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుబ్బ పద్మకుమారస్వామి, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎం.కృష్ణయ్య, వార్డు సభ్యులు బొడిగె బాలరాజు, అంబాల ప్రవీణ్, బుస్సు లింగస్వామి, దేవస్థానం చైర్మన్



చెరుకు మధుసూదన్ నాయకులు రాచకొండ కిష్టయ్య, నమ్ముల విజయ్ కుమార్, కొయగూర నరసింహ, నర్సింగ్ వెంకటేశం, చెరుకు స్వామి, కత్తుల లింగస్వామి, మైల పరమేష్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆగ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం గ్రామశివారులోని మహాత్మా గాంధీ గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో చెల్లమల్ల మధుసూదన్ రెడ్డి, గంట్ల రవీందర్ రెడ్డి, ఓర్సు సైదులు, గుత్తా లవకుమార్, ఈరటి మహేష్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పెద్దకాపర్తి గ్రామశివారులోని మహాత్మా గాంధీ గుడిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, ఉమాశంకర్, బోడ స్వామి, శ్రీశైలం మహాలింగం, కృష్ణ, మెట్టు మనోహర్, సాయి, కృష్ణయ్య,అశోక్, నీలకంఠం నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## చిరుమర్తి గెలుపుకోసం ప్రత్యేక పూజలు

**నార్కట్పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని ప్రార్ధిస్తూ ప్రసిద్ధ క్షేత్రం అరుణాచలంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణ చేసి , సోమవారం తెలంగాణ శ్రీశైలంగా విరజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకములు నిర్వహించి ప్రార్ధించారు పట్టణ పార్టీ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి మరియు మండల ఆర్యవైశ్యులు.తమ నియోజకవర్గ అభివృద్దికి చిరుమర్తి మళ్ళీ అధికారంలోకి రావాలని భగవంతుణ్ణి ప్రార్ధించామని వారు అన్నారు.దేవాలయంలో పూజలు నిర్వహించిన వారిలో పసునూరి శ్రీనివాస్, అమరవాది రాములు, బండారు శ్రీనివాసులు, దోసపాటి ప్రసాద్, దోసపాటి రఘు, దోసపాటి వేణు, గట్టు అశోక్, పసునూరి రమేశ్ తదితరులు ఉన్నారు.

# మహాత్ముని చిత్రపటానికి వినతి పత్రం అందజేత

**నార్కట్పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**
తమ సమస్యలను తీర్చి న్యాయంగా తమ డిమాండ్లను తీర్చే విధంగా అధికారులు , ప్రజాప్రతినిధుల మనసు మార్చాలని కోరుతూ మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వినతి పత్రాన్ని అందజేశారు అంగన్వాడీ ఉద్యోగులు, మధ్యాహ్న భోజన కార్మికులు.తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె నిర్వహిస్తున్న వారు సోమవారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి వినతి పత్రాలను అందించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేస్తున్నట్లు లిఖిత పూర్వకంగా తెలపాలని డిమాండ్ చేశారు.అదే విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్లను తీర్చాలని గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె



చేస్తున్నా వారిని పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మహాత్ముని దయతోనైనా వారి హృదయాలు కరగాలని ఆయన కోరారు.కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది లక్ష్మి, యాదమ్మ, సైదమ్మ, లక్ష్మి, విజయ, ఉమ, మధ్యాహ్న భోజన కార్మికులు లలిత, సునిత, అండాలు,జుబేరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**కేతేపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండల కేంద్రంలో మన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బయ్య ముత్తయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరితో పాటు మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్రెడ్డి, మైనార్టీ సెల్రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యూసుఫ్ జానీ, వట్టె అంతయ్య, రాములు, ప్రశాంత్, పల్లె గురవయ్య, శ్రీనివాస్లు, అబ్రహం, యండి యూసుఫ్, చెనగోని రాజశేఖర్ గౌడ్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసా మార్గాలు అనుసరించాలి


**చిట్యాలరూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త**



జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని కాంగ్రెస్ పార్టీ గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్గౌడ్ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను సోమవారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో దుబ్బ పద్మకుమారస్వామి, వైస్ ఎంపీపీ బండ కిష్టయ్య, బండ అంజయ్య, శివశెట్టి గౌరయ్య,కామాటి లింగయ్య,బొమ్మిడి సంజీవరెడ్డి,బత్తుల మల్లేశంగౌడ్, నమ్ముల వెంకటేశం, దోర్నాల రామచంద్రం, బండ లింగస్వామి, అన్నెబోయిన రమేష్, బుస్సు మధుసూధన్, మిద్దెల రామచంద్రం, మారగోని అంజయ్య, బండ భిక్షం, అంబాల ప్రవీణ్ పాల్గొన్నారు.

## వెలిమినేడును మండల కేంద్రంగా ప్రకటించాలని సంతకాల సేకరణ

**చిట్యాలరూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త**




చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్తుల నుండి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచి దేశబోయిన మల్లమ్మపాపయ్య, ఎంపీటీసీ -1 దేశబోయిన స్వరూప నర్సింహ మద్దతు ప్రకటించి సంతకాలు చేశారు. అనంతరం వెలిమినేడు మండల సాధన సమితి నాయకులు దేశబోయిన నర్సింహ, పోలగోని శివప్రసాద్లు మాట్లాడుతూ మండలంలో వెలిమినేడు మేజర్ గ్రామపంచాయతీయని, జనాభా పరంగా, విస్తీర్ణం పరంగా మండల ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ భూమి ఉందన్నారు. చుట్టుపక్కల 10 గ్రామాలకు కేంద్రబిందువుగా వెలిమినేడు అందుబాటులో ఉంటుందని తెలియ జేశారు. దీంతో వెలిమినేడు గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు వెల్ది రాఘవరెడ్డి, సీపీఎం పార్టీ నాయకులు అరూరి శంబయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, కొంపల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం, గోలి సాయికిరణ్, దత్తు మహేష్, అంశల అనిల్, సతయ్య, అంతటి రాజు, ఏనుగు పద్మారెడ్డి పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ చట్టాలపై అవగాహన

**నార్కట్పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**
న్యాయ చట్టాలపై, సీనియర్ సిటిజన్ చట్టాలపై వృద్ధులకు అవగాహన కల్పించి న్యాయం చట్టంపై గౌరవం కలిగడమే కాకుండా వారికి మనో ధైర్యాన్ని కల్పించారు జిల్లా న్యాయసేవా సమితి సెక్రటరీ దీప్తి, మరియు మండల న్యా సేవా సమితి సభ్యులు.సోమవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అనాథ వృద్ధాశ్రమంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ప్రాథమిక హెల్త్ సెంటర్ వైద్యులు రామకృష్ణ, లావణ్య, సిహెచ్ ఓ శ్రీరాములు, ఆరోగ్యకేంద్రం సిబ్బంది, జిల్లా మరియు మండల న్యాయ సేవా సమితి వాలంటీర్లు షబ్బీర్ హుస్సేన్, శ్రీశైల చారి, పులిజాల రమేష్, అరుణజ్యోతి, శ్రీకాంత్, మహమ్మద్ మరియు ఆశ్రమ నిర్వాహకులు కృష్ణ, ఆశా వర్కర్లు నాగలక్ష్మి, నజరా, సంధ్యా, నిర్మల, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మునికి నివాళులు

**నార్కట్పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**
జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నార్కట్పల్లి గ్రామపంచాయితీ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు గ్రామ సర్పంచ్ దూదిమెట్ల ప్రవంతి వెంకటేశ్వర్లు మరియు గ్రామ పంచాయితీ పాలకమండలి సభ్యులు ,సిబ్బంది .మహాత్ముని బాట అందరికీ ఆదర్శనీయమని ఆమె అన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయితీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అరవై ఏండ్లలో జరగని అభివృద్ధి అయిదేండ్లలో బీఆర్ఎస్ హయంలో జరిగింది

-కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోకండి

-రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ పాలనే రాబోతుంది

-నియోజకవర్గంలోని రవాణ వ్యవస్థ మెరుగు పరిచేందుకు ప్రభుత్వం 126 కోట్ల మంజూరు

-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్



**పెద్దఅడిశర్లపల్లి,అక్టోంబర్02,ప్రభాతవార్త:** గత పాలకులు దేవరకొండ నియోజకవర్గంలో అరవై ఏండ్లలో చేయని అభివృదిని అయిదేండ్లలో బీఆర్ఎస్ హయంలో అభివృద్ధి చేశామని,తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇళ్లు లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మిమోసపోకండి, తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోనికి రాపోతుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు.సోమవారం నాడు ఆయన మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్బంగా ఆయనకు కోలాటాల నృత్యాలతో మహిళలు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని సూరేపల్లి గ్రామంలో 2.72 కోట్లతో గడ్డమీదితండా గ్రామంలో 1.20 కోట్లతో కోదండపురం స్టేజీ వద్ద 1.64 కోట్లతో ఘనపురంస్టేజీ వద్ద 8.77 కోట్లతో కేశంనేనిపల్లి గ్రామంలో 1.60 కోట్లతో బిటి రోడ్లు మరమ్మతుల అభివృద్ధి పనులకు మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు కింద చేపట్టనున్న పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలలోని రవాణ వ్యవస్థ మెరుగు పరిచేందుకు తెలంగాణ రాష్టం 126 కోట్లు ముంజురు చేసిందని ఆయన అన్నారు, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమా పథకాలు,చేస్తున్న అభివృద్ధి దేశంలోని ఏ రాష్టంలో లేని పథకాలను అమలు చేసి దేశంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్టం ఉందని తెలిపారు. గ్రామాలలో సంక్షేమా పథకాలు ఆసరా పెన్షన్, రైతుభీమా, రైతుబంధు ,కళ్యాణాలక్ష్మి, షాధీముభారక్, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు లాంటి పథకాలతో గ్రామాలలోని ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని తెలిపారు.

**-బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం :ఎమ్మెల్యే రవిందర్‌కుమార్**

**-ఎమ్మెల్యే సమక్షంలో 50మంది కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక**

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ది సాధ్యమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమ ంత్రి కేసీఆర్ చేసు_న్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు.ఎమ్మెలే ్య రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు.సోమవారం నాడు మండలంలోని గడ్డమీదితండాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 50 మంది కుటుంబాలు ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి ఆద్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమా పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారు.ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

**-గాంధీ మహాత్ముడి బాటలో నడుద్దాం:ఎమ్మెల్యే రవిందర్‌కుమార్**

జాతిపిత మహాత్మాగాంధీ చూపిన మార్గంలో అందరు ముందుకు నడవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు,మహాతా ్మగాంధీ జయంతి సందర్భంగా సోమవారం నాడు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహాన్నికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ అడుగుజాడలలో నేటి యువతరం నడవాలని,అహింస ఆయుధంగా బ్రిటిష్ వారిని ఎదిరించి శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్రం అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సి ంహ్మా,సర్పంచుల ఫోరం మండల అద్యక్షులు మునగాల అంజిరెడ్డి, కోదండపురం ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్,ఎంపీటీసీల ఫోరం మండల అద్యక్షులు మేగావత్ బన్సి లాల్,మార్కెట్ కమిటి సభ్యులు ఎర్ర యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి తోటకూరి పరమేష్, సర్పంచులు గోర్లసైదమ్మశ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, శీలం శేఖర్‌రెడ్డి,పిఏసీఎస్ డైరెక్టర్ తేరా మణీపాల్‌రెడ్డి, నాయకులు పాల్వాయి రంగారెడ్డి,బోయ సుదాకర్‌రెడ్డి, గుర్వయ్యా, గుండాల శ్రీనివాస్, బి,కొండల్, కిషన్,లచ్చిరెడ్డి, రవి,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యం

### తెలంగాణ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



**చిట్యాలరూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌తో సాధ్యమైందని, గాంధీ ఆలోచన విధానాలే నేటి ప్రపంచ ఆదర్శ సూత్రాలు అని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా సోమవారం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని గాంధీగుడిలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పించి, ప్రత్యేక పూజాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని సాధించుకున్నామని, ఆయన పోరాట ఫలితమే మనం ఆస్వాదిస్తున్నామని చెప్పారు.అహింసా మార్గాన్ని ఎంచుకొని నిత్యజీవితంలో సత్యం పలకాలన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. అనంతరం గాంధీ ట్రస్ట్ తరుపున జోగినిపల్లి శ్రీనివాస్‌రావు, పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డి, వజ్రాల రామలింగాచారిలకు జీవన సాఫల్య పురస్కారాలు అందజేశారు. ఈకార్యక్రమంలో గాంధీ గుడి నిర్వాహకులు, మాజీ ఐఆర్ఎస్ భూపాల్‌రెడ్డి, ఆయన సతీమణి సీతా, మేనేజింగ్ ట్రస్టీ శ్రీపాల్‌రెడ్డి, వి.కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, చిట్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు, బుస్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన సదస్సు



**భువనగిరి, ప్రభాతవార్త :** గాంది జయంతి సందర్భంగా వయోవృద్ధులకు జాతీయ న్యాయ సేవల పథఖం, వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన కల్పించడానికి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షుడు కే.మారుతీదేవి సూచనల మేరకు భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జీ డీ.నాగేశ్వరరావు, చీమలకొండూరులోని శ్రీషిరిడి సాయి వయో వృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు ను, జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించి వయోవృద్ధులకు ఉచితంగా వైద్యసేవలను మెడికల్ ఆఫీసర్ దివ్య, ఎం.పీ.హెచ్.ఏ శాంతకుమారి అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి వయోవృద్ధులను ఉండే చట్ట పరమైనటువంటి హక్కులను, జాతీయ న్యాయ సేవా సంస్థ పథకాలను వివరించి, వయో వృద్ధులు, ఒంటరి వారు కారని, వారికి అన్ని విధాల న్యాయ సహాయం చేయడానికి న్యాయ సేవా సంస్థ అందుబాటులో ఉంటుందని, గాంధీ మహాత్ముడు చూసిన మార్గంలో అందరూ నడవాలని అహింసను, విడనాడి మానవత్వ విలువలను కాపాడాలని, సత్యమేవ జయతేను వర్ధిల్లెలా చేయాలని తెలిపారు. కార్యక్రమంలో న్యాయ సహాయ సలహా శిభిరం ముఖ్య న్యాయ సహాయ సలహా న్యాయవారి సరగడ జైపాల్ న్యాయ సహాయం వయోవృద్ధులకు ఉచితంగా లభిస్తుందని, ఏవైనా చట్టపరమైన సమస్యలు ఉన్నట్లయితే భువనగిరి కోర్టు ఆవరణలో ఏర్పాటైన న్యాయ సహాయ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని తెలియజేశారు. వయోవృద్ధుల ఆశ్రమం యొక్క నిర్వహకులు తమ వ్యవస్థాపక ఫౌండేషన్ బిజ్జల లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో తగిన వసతులతో వారిని సంరక్షించుకుంటున్నామని తెలియజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

### స్వచ్ఛభారత్ దివాస్

కోర్టు ఆవరణలో సోమవారం స్వచ్ఛ్‌భారత్ దివాస్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా కోర్టు ఆవరణలో చెత్తను పరిశుభ్రపరిచారు. ఈ సందర్భంగా ప్రధాన జూనియర్ సివిల్ జడ్జీ డీ.నాగేశ్వరరావు, మాట్లాడుతూ .. మన యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఆరోగ్యమును మానసిక ఆహ్లాదాన్ని పెంచుకోవచ్చునని తెలియజేశారు.



# గాంధీజయంతి సాక్షిగా బయటపడ్డ కాంగ్రెస్ వర్గపోరు

**- అధిష్టానానికి తప్పని తలనొప్పులు**

**- అయోమయంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు**



**వలిగొండ, ప్రభాతవార్త :** అక్టోబర్ 2 గాంధీ జయంతి సాక్షిగా కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు బయటపడ్డాయి. నేనే మండల పార్టీ అధ్యక్షులమంటూ వేరువేరుగా గాంధీ జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఇటీవల కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా అండెం సంజీవరెడ్డిని నియమించగా ఆయన వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తుమ్మల యుగేందర్‌రెడ్డి ఎన్నిక చెల్లదు. నన్ను పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జూలై 5,2023 నియమించడం జరిగిందని పాశం సత్తిరెడ్డి అంటున్నారు. పాశం సత్తిరెడ్డి కుంభం అనిల్‌రెడ్డి వర్గంగా తుమ్మల యుగేందర్‌రెడ్డి అండెం సంజీవరెడ్డి వర్గంగా బహిర్గతం అయ్యింది. ఢీ అంటే ఢీ అన్నట్లు గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కంభం వర్గీయులు భువనగిరిలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నిర్వహిస్తున్న బైక్ ర్యాలీగా వలిగొండలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి బయలుదేరారు. రెండు గ్రూపుల్లో మండలంలోని ముఖ్యమైన ప్రజాప్రతినిధులు చెరోవైపు ఉండడం విశేషం. కుంభం వర్గం వైపు ఎంపీపీ ఉండగా, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి వర్గంలో జడ్పీటీసీ ఉండడం విశేషం. వలిగొండ కాంగ్రెస్ పార్టీలో గాంధీ జయంతి సాక్షిగా బయటపడగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఇటువంటి వేరు వేరు ర్యాలీలు, పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లో తీవ్ర గందరగోళం ఏర్పడే అవకాశాలు ఉంటాయని, పార్టీ అధిష్టానానికి తలనొప్పులు తప్పవని కాంగ్రెస్ పార్టీ అభిమానులు చర్చించుకుంటున్నారు. ఇరువర్గాల ముఖ్యనేతలు మాత్రం అధిష్టానం ఎవరికి టిక్కెట్లు కేటాయిస్తే వారి గెలుపుకు కృషి చేస్తామని అంటున్నారు. కానీ ప్రజలు మాత్రం నమ్మసక్యంగా లేరు.















TASK
TELANGANA ACADEMY FOR SKILL AND







# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే జిఒ 58 కింద మిర్యాలగూడ నియోజకవర్గంలో 460 మంది పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలను సోమవారం పట్టణంలోని షాబునగర్ ఎఆర్‌సిగార్డెన్స్‌లో లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మేలు చేసేందుకు తీసుకొచ్చిన జిఒనెం: 58,59 పథకం ద్వారా ప్రభుత్వ స్థలంలో తాత్కాలికంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి పూర్తి హక్కు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), ఎఎంసి డైరెక్టర్ పత్తిపాటి నవాబ్, బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, మాజీ ఎఎంసి డైరెక్టర్ పులి జగదీష్, కౌన్సిలర్లు బంటు రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఐల వెంకన్న, బొడ్డు నందకిశోర్‌యాదవ్, బల్లెం అయోధ్య, సాధినేని శ్రీనివాస్‌రావు, వడ్డేపల్లి శ్రీనివాస్, కనకయ్య, తహశీల్దార్ హరిబాబు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.






# అయ్యప్ప గుడి నిర్మాణానికి విరాళం అందజేత

ఆలేరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణంలో పక్కన నూతన హరితహారపుత్ర అయ్యప్ప గుడి నిర్మిస్తున్న సందర్భంగా హరితహారపుత్ర అయ్యప్ప నిర్మాణం కమిటీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య నివాసంలో సోమవారం రోజున గుడి నిర్మాణం కోసం లక్ష రూపాయలు విరాళంను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాశికంటి శ్రీనివాస్, కుమార్, లక్ష్మణ్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో బాలికలు రాణించాలి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



నాణ్యమైన, గుణాత్మకమైన విద్యనందించి, బాలికల అక్షరాస్యతను పెంచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడల్లో వారు రాణించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లోని బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న అండర్-14, అండర్ -19 జిల్లా స్థాయి క్రీడల పోటీలను బిసి గురుకుల జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త షకినా, రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. క్రీడాకారుల గౌరవవందనం స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినిలకు మహాత్మాజ్యోతిబాపూలే పేరిట నెలకొల్పిన గురుకుల పాఠశాలల్లో వారికి అవసరమైన విద్యతో పాటు, వారిలో క్రీడల పట్ల దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం, స్నేహసంబంధాలు పెంపు, చక్కని శారీర సౌష్టవం, సమగ్రాభివృద్ధితో పాటు, వారి అభిరుచి మేరకు ఆసక్తి గల క్రీడలతో పాటు అథ్లెటిక్స్‌గా తయారు చేసే లక్ష్యంతో వారిని ప్రోత్సాహించడమే ధ్యేయంగా నిర్వహించే ఈ క్రీడలలో జిల్లాలోని 12 పాఠశాలలు పాల్గొనడం అభినందనీయమన్నారు. గురుకులాలకు పక్కా భవనాలతో పాటు అవసరమైన మౌళిక వసతులు కల్పన తదితర సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బాలాజీనాయక్, ప్రిన్సిపల్ కె.నర్సింహ్మారెడ్డి, జనార్థన్‌రెడ్డి, కత్తుల శంకర్, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ఎంపిటిసి సుజాతబాలునాయక్, ఫిజికల్ డైరెక్టర్ ఇందిరారెడ్డి, పిఇటి శాంత, ఉపాధ్యాయురాలు సరళ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు చేయూత

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



గాంధీ జయంతి సందర్భంగా శ్రీసరస్వతి శిశుమందిర్‌లో సోమవారం పేద విద్యార్థుల కోసం ఉచిత విద్య, వసతి కల్పిస్తూ ఏర్పాటు చేసిన మాధవ ఆవాసంలో నెల రోజులకు సరిపోను 4 క్వింటాళ్ల బియ్యం, కిరాణ సామాగ్రిని జూలూరు ఉమాశంకర్, శ్రీనివాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధానకార్యదర్శి చిలుకూరి శ్యామ్, కట్టా గిరి, స్వామి, శంకర్, న్యాయవాదులు మేక కుమార్‌రెడ్డి, రెడ్డిపల్లి సైదులు, నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, యామిని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి,రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రైతువిభాగం జిల్లా మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), రైస్‌మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి:**

మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ కార్యాలయం రాజీవ్‌భవన్‌లో సోమవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్), సీనియర్ నాయకులు రామలింగయ్యయాదవ్, డిసిసి ప్రధానకార్యదర్శిశ చిలుకూరి బాలు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జి.మాధవి, మిర్యాలగూడ, దామరచర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, అర్జున్, పొదిల శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్నయాదవ్, ఎఎ సలీం, నర్సింగ్ వెంకటేశ్వర్లు, బసవయ్యగౌడ్, కంచుగంట్ల లింగయ్యయాదవ్, సురేష్, కిరణ్, నాగునాయక్, బెజ్జం సాయి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, కొమ్మన నాగలక్ష్మి, గుంజ చంద్రకళశ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్, ఉపాధ్యక్షుడు సిద్దునాయక్,ఇస్మాయిల్, నరేందర్, శంకర్‌రెడ్డి, శరత్, అమృతారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ స్ఫూర్తితో పనిచేయాలి

## ఎంపిపి సరళహన్మంతరెడ్డి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

స్వాతంత్ర సమరయోధులు, జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూర్తితో మనమందరం పనిచేయాలని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర ఆగ్రోస్ అభివృద్ది సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మితో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు మహాత్ముడి త్యాగనిరతి, సేవాగుణం,న దార్శనీకత నేటి యువతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎంపిటిసిలు గుర్వయ్య, తలకొప్పుల సైదులు, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, ఎంపిఒ వీరారెడ్డి, ఎఇ చిల్లంచర్ల ఆదినారాయణ, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ పోశయ్య, ఎపిఒ కళావతి, కార్యాలయ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

తిరుమలగిరి సాగర్, అక్టోబరు 02, ప్రభాతవార్త:



ప్రజా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూముల, ఇళ్ల స్థలాల సమస్యలు అనేక పోరాటాలు అనేక పోరాటాలు ప్రభుత్వాలపై చేసి వారి సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కో కన్వీనర్ జటావత్ రవినాయక్, మండల కమిటీ సభ్యులు నల్లబెల్లి జగదీష్, జటావత్ రవీందర్, రమావత్ విజయ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రమావత్ రంగానాయక్ తదితరులు ఉన్నారు.

# జై భవాని అరెకటిక సంఘం అధ్వర్యంలో స్వచ్ఛభారత్

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని కలాల్‌వాడలో గాంధీ జయంతి సందర్భంగా సోమవారం జై భవాని అరెకటిక సంఘం అధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ప్రజా ప్రభుత్వంలో ప్రజలే అభివృద్ది ప్రధాతలన్నారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చిలుకూరి శంకర్, అధ్యక్షులు రాజుమోహన్, రఘు, మధు, డి.గణేష్, ఎ.రమేష్, ఎ.సాయిరాం, ఎం.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# బరాస ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట, ఎమ్మెల్యే

**ఆలేరు, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**

బరాస ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేటలో సర్వే నెంబర్ 71, 75 ఇండ్ల నివాస స్థలాల పట్టాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ ఛైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, ఎంపీసీ డైరెక్టర్ కుండె సంపత్, మాజీ సర్పంచ్ జంపాల దశరథ, ఆడెపు బాలస్వామి, వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## ఆశ కార్యకర్తలకు ఫిక్స్ వేతనం అందించాలి

**పెన్‌పహాడ్, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18000 అందించాలని యూనియన్ మండల అధ్యక్షురాలు తక్కెళ్లపల్లి గోవర్ధనమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె ఎనిమిదో రోజుకు చేరుకోగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదభీమాతో పాటు అర్హత కలిగిన వారికి ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి. లలిత, సిహెచ్ పద్మ, విజయ, అలివేల, పార్వతి, రమణ, శారద, వెంకటరమణ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలి

**పెన్‌పహాడ్, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**



అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని యూనియన్ అధ్యక్షురాలు బొలిశెట్టి బాస్కరమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో 22వ రోజు కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో బాగంగా గాంధీజీ విగ్రహానికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు షేక్ జానీబేగం, లలిత, నాగలక్ష్మీ, జయమ్మ, లక్ష్మీ, లీలమ్మ, వజ్రమ్మ, వెంకటమ్మ, దుర్గ శ్రీదేవి, బుజ్జమ్మ, నాగమణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణేషుని శోభయాత్ర

**పెన్‌పహాడ్, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**

టీఆర్ఎస్ జిల్లా నాయకులు ముదిరెడ్డి రాజేష్ అన్న యువసేన ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ విగ్రహాలు కొన్ని నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకొగా, మిగిలిన విగ్రహాలు అనిరెడ్డి గూడెం, విద్యానగర్‌లో నెలకొల్పిన గణనాదుల శోభయాత్ర పదమూడు రోజులు గణమైన పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు రాజేష్ అన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర జాతిపిత గాంధీ

**పెన్‌పహాడ్, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**



భారత జాతిని ఏకం చేసి బానిస సంకెళ్లను తుంచి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన నేత మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ అని కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలోని చీదెళ్ల పీఏసీఎస్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి చీదెళ్ల పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ బానిసత్వం నుండి దేశానికి స్వాతంత్రం సాధించిన మహోన్నత నేత గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సోమ్లా నాయక్, డైరెక్టర్ జి. రవి, సిబ్బంది బి. లక్ష్మణ్, రవీందర్, వి. సైదులు, వెంకన్న, రైతులు, దేవేందర్, వీరయ్య, హుస్సేన్, గోపన్న, కృష్ణ, బాబు, ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత గాంధీ జయంతి వేడుకలు

**పెన్‌పహాడ్, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**



భారత జాతిని ఏకం చేసి బానిస సంకెళ్లను తుంచి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన నేత మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ అని కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ నెమ్మాది బిక్షం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ బానిసత్వం నుండి దేశానికి స్వాతంత్రం సాధించిన మహోన్నత నేత గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏపీఓ రవి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, వైస్ చైర్మన్ వావిల రమేస్‌గౌడ్, ఎంపీటీసీ కొండేటి పవన్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, నాయకులు తూముల ఇంద్రసేనారావు, ఊరుకొండ రాధాకృష్ణ, ఒగ్గు గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విఘ్నేశ్వరుడి శోభాయాత్ర

**త్రిపురారం,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడిని సోమవారం ఎఎంసి ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.కమిటి సభ్యులు మహన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆధ్యాంతం భక్తి శ్రద్దలతోసంప్రదాయ బద్దంగా నృత్యాలు, కోలాటాలతో సాగింది.గణపతి బప్పామోరియా,గణేష్ మహారాజ్‌కి జై అంటూ వెళ్లిరా గణపయ్య, వెళ్లిరా, మీ చల్లని దీవెనలు మాయందుండాలయ్య అని వినాయకుడిని గంగమ్మ ఒడికి చేర్చారు.ఈ కార్యక్రమంలో స్దానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, జంగిలి శ్రీనివాస్, వడిశల శేఖర్, ఏడుకొండలు,శివ, నాగరాజు,సోమయ్య, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మునగాల, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**



సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో శ్రీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వ హించారు. ఇట్టి కార్యక్ర మంలో మం డల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి ఎలక బిందు నరేం దం రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ 154 జయంతి వేడుకలు

**మునగాల, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**



సోమవారం మండల పరిధిలోని పద్మావతి మహిళా పార్క్‌లో మహాత్మాగాంధీ జ యంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి పెద్దలు నివా ళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గవరన్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, ఆర్యవైశ్య పెద్దలు కందిబండ సత్యనారాయణ మా ట్లాడుతూ మహత్ముని ఆశయాలు సాధిస్తూ సత్యం, శాంతి, అహింస వారి బాటలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, మండల అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, ఆర్యవైశ్య పెద్దలు కందిబండ సత్యనారాయణ, జిల్లా కోఆర్డినేటర్ పెనుగొండ వెంకట దుర్గాప్రసాద్, కందిబండ మంగేస్, సెక్రటరీ చక్క కిషోర్, ట్రెజరర్ అర్వపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల నిరవధిక సమ్మె

**మునగాల, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**



మండల కేంద్రంలో సోమవారం ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని నిరవ ధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెలో కేవీపీఎస్ జిల్లా ఉపా ధ్యక్షులు నందిగామ సైదులు మాట్లాడుతూ 18000 ఫిక్స్ వేతనం ఇవ్వాలని, పీఎఫ్ ఈ ఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పి ంచాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద భీమా ఐదు లక్షలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల ఇవ్వాలని, ఏఎన్ఎంజీఎన్ఎం పోస్టులలో ఆశాలకు ప్రమోషన్ ఇవ్వాలని, ఆశాలకు జాబ్ చాట్ విడుదల చేయాలని తెలిపారు. ఈ యొక్క డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చేంతవరకు నిరవదిక సమ్మె ఆపేది లేదని అన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

**మోతె, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గాంధీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రకాష్‌రావు, ఎంపీడీఓ వెంకటాచారి, ఆర్ఐ అజయ్, ఆర్ఐ మన్సూర్ అలీ, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# గాంధీ పుట్టిన రోజున కాంగ్రెస్ వర్గాలు పోటా పోటీలు

భువనగిరి ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ 152వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న పంజాల రామాంజనేయులు గౌడ్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి వర్గాలు పోటాపోటీగా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించి టికెట్ నాదంటే, నాదంటూ ప్రకటనలు చేసుకున్నారు. భువనగిరి అసెంబ్లీ సీటును బీసీలకు ఇచ్చినట్లయితే కాంగ్రెస్ జెండా భువనగిరి ఖిల్లాపై రెపరెపలాడుతుందని అన్నారు. ఎన్నిల్లో ప్రజల మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ పథకాలను చూసిన కేసీఆర్ బెంబేలెత్తి ఏం చేయాలో తోచక ఫామ్ హౌస్ నుండి బయటకు రావడం లేదని ఎద్దేవ చేశారు. బీసీల నాయకుడు మొదటి నుండి పార్టీ జెండాను మోస్తూ పార్టీకి ఎంతో సేవ చేసిన నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్‌కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని ప్రమోద్ కుమార్ కోరారు. రామాంజనేయులు గౌడ్‌కు టికెట్ ఇస్తే గెలిపించడానిని బీసీ వర్గాలు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ



నాయకులు అనంతరెడ్డి, శ్రీనివాసరావు, గోదా శ్రీనివాస్ గౌడ్, ఆగమయులు అన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కుమార్ రెడ్డి తిరిగి రెండు నెలలకే కాంగ్రెస్‌లో చేరిన ఆయన కేసీఆర్ కోవర్ట్ అని ఆరోపించారు. పార్టీలోని నాయకులను కలుపుకొని పోకుండా బీసీలను అణగదొక్కుతూ ఒంటెద్దు రాజకీయాలు చేస్తున్న అనిల్‌కుమార్ రెడ్డిని పార్టీ ఆలోచన చేయాలని కోరారు. గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు మల్లారెడ్డి, పులిగిల్ల బాలయ్య, సురేందర్ చిన్న, చింద శ్రీను, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.





## గులాబీ గూటికి చేరిన సర్పంచ్, ఎంపీటీసీలు

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని ముద్దాపురం వేములకొండలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ముద్దాపురం సర్పంచ్ పెద్దిరెడ్డి ఉప్పల్‌రెడ్డి, వేములకొండ ఎంపీటీసీ సామరాంరెడ్డిలు, తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి సోమవారం స్థానిక శాసనసభ్యుడు పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తమ గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలని, బీఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు వారిని ఎమ్మెల్యే పైళ్ల పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరి చేరికతో దాదాపుగా ముద్దాపురంలో కాంగ్రెస్ పార్టీ లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి పాల్గొనగా.. పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ జక్క నర్మద వెంకట్‌రెడ్డి, వాకిటి కొండరెడ్డి, మీసాల ముత్యాలు, కొంపల్లి నర్సమ్మ, లక్ష్మయ్య, మంద మచ్చగిరి, గుర్రం కిష్టారెడ్డి, సామధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుని అంత్యక్రియలకు రాష్ట్ర నాయకులు హాజరు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలంలోని పల్లెపాడు గ్రామానికి చెందిన దేశ పాండవ్య బాల్ నరసింహ గ్రామపంచాయతీ కార్మికుని అంత్యక్రియలకు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి రెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ పుట్ట యాదమ్మ హాజరై, మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 14.8.2023 రోజున 34 రోజులు సమ్మె సందర్భంగా ప్రభుత్వం మేము నెంబర్ 49 78 ఇవ్వడం జరిగింది. ఈ మెమో ప్రకారం కార్మికునికి ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ట్రాక్టర్ ఇన్సూరెన్స్ కూడా రూ.10లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు రూ.10లక్షలు కార్మికుని భార్యకి మంజూరు చేయాలని కోరారు. దళిత బంధుతో పాటు సర్పంచ్ సెలవు రోజున ట్రాక్టర్ డ్రైవర్‌ను వాటర్ ట్యాంకర్ తెమ్మని బలవంతం చేయడం వలన కార్మికుడు



పోయి చనిపోయాడు కావున సర్పంచ్ రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, తలారి మాతయ్య, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ప్రధాన కార్యదర్శి కే.శ్రీశైలం, ప్రచార కార్యదర్శి బి.శేఖర్, కార్యవర్గ సభ్యులు డి.మల్లేశం, వేణుగోపాల్, కృష్ణ, సురేష్, గణేష్, మల్లయ్య, యాదమ్మ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత గాంధీ అడుగుజాడల్లో నడవాలి

చిలుకూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త ;



నేటి తరం యువత గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామపంచాయితీలతో పాటు మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, తాహశీల్దార్ కార్యాలయాలలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అహింసా మార్గంతో స్వాతంత్ర్యంతీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి గాంధీ అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్‌సభ్యులు జానీమియా, ఎంపిడివో ఈదయ్య, సర్పంచ్ కొదారు (బాబు) వెంకటేశ్వర్లు, ఆరై సీతయ్య, అంబాల వెంకటి, గుండు వెంకటేశ్వర్లు, ఖన్నంసాహేబ్, పిలుట్ల కృష్ణయ్య, కొల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

మోటకొండూర్ ప్రభాతవార్త:

దేశానికి మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, అలాగే లాల్ బహదూర్ శాస్త్రి దేశ చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా గుర్తుండిపోతారని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంతో పాటు మండలంలని వివిధ గ్రామాలలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అనంతుల నవీన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంతం మోహన్‌రెడ్డి, భాస్కరుని రఘునాధరాజు, బుగ్గ శ్రీశైలం, లక్ష్మీనారాయణ, రేగు శ్రీనివాస్, జెన్నె సిద్దులు, బోయిని జన్నీ, జంగపల్లి జహంగీర్, వంగపల్లి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుగ్గ శ్రీనివాస్, గౌతమ్ రాజు, వెంకటేష్, జంపాల నాగచెందర్, కోరటికంటి శ్రీకాంత్, భోనగిరి నర్సింగరావు, నర్సింహులు, పన్నీరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో సోమవారం మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా కాచారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, విగ్రహ దాత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి విజయలక్ష్మి మాట్లాడుతూ.. గాంధీజీ స్థాపించిన సబర్మతి ఆశ్రమం, వార్ధా ఆశ్రమం, ఆయన ఆశయాలకు ప్రతిరూపాలు గాంధీజీ నిరాడంబరుడు అని, అహింసా, శాంతి ఉత్తమ మార్గాలని దృఢంగా నమ్మి ఆచరించిన మహనీయుడని, గాంధీజీ జాతిపితగా, మహాత్ముడిగా శాశ్వతంగా భారతీయుల హృదయాల్లో నిలిచి ఉన్నారని, కావున గ్రామంలో గుర్తుండేలా ఈ విగ్రహావిష్కరణ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, జడ్పిటిసి తోటకూర అనురాధ బీరయ్య, ఎంపీటీసీ ఎర్ర సుగుణ రామ్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఇమ్మిడి రామిరెడ్డి, నాయకులు కర్రె వెంకటయ్య, గడ్డమీది రవీందర్ గౌడ్, సముద్రాల కుమార్, మాజీ సర్పంచ్ నరహరి, బెజడి కుమార్, సుంచు బాలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేదర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నూతన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదినం సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, గిద్దె కరుణాకర్, సర్పంచుల వెన్నకుచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు విన్నపరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారు చేస్తున్న సమ్మెకు యాదగిరిగుట్ట మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. పెన్షన్ ఐసిఎస్ఐ సదుపాయం కల్పించాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేస్తూ, వారికి నిరసన ఖర్చుల నిమిత్తం రూ.10వేలను విరాళం అందజేశారు.

## గ్రామాల్లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఆ మహాత్ముని స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో 50 లక్షలతో సీసీ రోడ్లు వివిధ వార్డులలో వెయ్యబోతున్నామని



మా గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, ఇందుకు సహకరిస్తున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉపేష్, వార్డు సభ్యులు జిన్నా బాలరాజు, గుర్లేని భాస్కర్, జీడిమడ్ల కృష్ణారెడ్డి, గోపి కృష్ణ, స్వామి, గ్రామ పెద్దలు కర్రె వీరయ్య, పల్లెపాటి సత్యనారాయణ, మాధవరెడ్డి, కర్రె బీరు మల్లయ్య, గడసంతల శ్రీశైలం, గుజరాతి రాము, రైతు సమన్వయ సమితి కర్రె సత్తయ్య, కారింగుల కృష్ణయ్య, చల్లూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభతోనే సమస్యలు పరిష్కారం



**కొండమల్లేపల్లి 02 ప్రభాతవార్త**

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామసభ చక్కటి పరిష్కార వేదిక అని సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకోని మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు, పారిశుద్ధ్య, వీధి దీపాలు, వీధుల్లో పందుల స్వైర విహారం, గ్రామపంచాయతీల ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల మధ్య ఉన్న సెప్టిక్ ట్యాంకు, అండర్ డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని పలువురు కాలనీవాసులు సభ దృష్టికి తీసుకరావడం జరిగింది. దీంతో పాటు వర్షకాలం కావడంతో పలు కాలనీల్లో పిచ్చి మొక్కల చెట్లు పెరిగి విపరీతంగా దోమలు స్వైర విహారం చేస్తుండడంతో రాత్రిపూట తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు గ్రామసభ దృష్టికి తీసుకరావడంతో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ స్పందించి గ్రామసభ దృష్టికి తీసుకవచ్చిన ప్రతి సమస్యను వారం పది రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతనం గాంధీ జయంతిని పురస్కరించుకోని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శివగౌడ్, వార్డు సభ్యులు వెంకటయ్య, గిరి, జనార్ధన్, శ్రీను, సత్యం, శంకర్‌గౌడ్, పాండు, శ్రీను, ప్రవీణ్, సతీష్, లక్ష్మణ్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

**కొండమల్లేపల్లి 02 ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి దవేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ బాలరాజరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దివ్యరెడ్డి, డిటి ప్రశాంత్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సిఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐ వీరబాబు, అంబేద్కర్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు పూరే జనార్ధన్, చందా ధనుంజయ, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఈవో వీరబాబు, దీంతో పాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో సర్పంచ్‌లు, కార్యదర్శులు గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటయ్య, జనార్ధన్, సత్యం, శ్రీను, వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వర్లు, శేఖర్, కుమార్, జగన్, నర్సింహ్మా, శ్రీనివాస్, ధనయ్య, శ్రీను, మధు, విజయ్, శ్రీకాంత్, శ్రీను, నరేష్, పాండు, శ్రీను, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## జిల్లా రైతు బంధు సమితి సభ్యులకు సన్మానం

**మోత్కూరు ప్రభాతవార్త:**



మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగా శ్రీను, దబ్బటి శైలజని యాదాద్రి భువనగిరి జిల్లా రైతు బంధు సమితి సభ్యులుగా నూతనంగా నియమించిన సందర్భంగా వారిని 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అయాజ్, మోత్కూర్ మున్సిపాలిటీ కూరెళ్ళ రమేష్, యూత్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు చుక్క అశోక్, హెచ్ఎంసీ చైర్మన్, కార్మిక విభాగం మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు కూరెళ్ళ నాగరాజు, హెచ్ఎంసీ చర్మన్ దండ కళ్యాణ్, భవన నిర్మాన మున్సిపాలిటీ అధ్యక్షులు బందల శీను, మోత్కూరు మున్సిపాలిటీ కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి చెడిపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాధరి కిషోర్ హ్యాట్రిక్ విజయం సాధించాలని గణనాధుడికి పూజలు

**మోత్కూరు ప్రభాతవార్త:**

మోత్కూరు మున్సిపాలిటీ, గాంధీనగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ పాల్గొని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అఖండ మెజార్టీతో విజయం సాధించాలని, వారికి వినాయకుడి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులకు రూ.10,116 విరాళం అందజేశారు. అనంతరం మహేంద్ర నాథ్ మాట్లాడుతూ.. వినాయకుని దీవెనలతో మన ప్రజల విఘ్నాలు తొలగి పోవాలని, అందరికీ శుభాలు కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, మోత్కూరు మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మెంట నగేష్, నిర్వాహక సభ్యులు దాసరి ప్రవీణ్‌కుమార్, మేడి నవీన్, కూరెళ్ళా నర్సింహా, కురేల్ల నరేష్, మెంట నర్సింహా, కురెల్ల సైదులు, మేడి శీను, మెంట సునీల్, మెంట చందు, కురెల్ల కిశోర్, సతీష్, మేడి చందు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు వరం

**మోతె, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**



ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ నిరుపేదలకు వరమని ఆరోగ్య మిత్ర సంకోజు మధుసూదనాచారి తెలిపారు. సోమవారం మండల పరిదిలోని విబలాపురం గ్రామంలో ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ పథకాల పైన ప్రజలకు అవగాహన కల్పించారు. గతంలో ఆరోగ్యశ్రీ పథకానికి సంవత్సరానికి రెండు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచారని, ప్రభుత్వం, గుర్తింపు పొందిన హాస్పటల్ నందు ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరస్వామి, కార్యదర్శి సురేస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాగడాల ప్రదర్శన

**నడిగూడెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

అక్రమ అరెస్టులు నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో ఒక రోజు దీక్ష చేపట్టగా మద్దతుగా మండలంలోని కాగితారామచంద్రాపురం గ్రామంలో సోమవారం రాత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్రమ అరెస్టును ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు షేక్ జహీర్, నాయకులు పిచ్చయ్య, రఫీ, ఆంజనేయులు, వీరబాబు, స్టాలిన్, రాములు, నర్సయ్య, రామకృష్ణ, నగేష్, జానీపాషా, సురేందర్‌రెడ్డి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.






# హోటళ్లపై దాడులు

**తిరుమలగిరి 02 ప్రభాతవార్త**

మున్సిపాల్టీ కేంద్రంలో నిర్వహిస్తున్న హోటళ్లపై మున్సిపాల్టీ సిబ్బంది సోమవారం గాంధీ జయంతి సందర్భంగా దాడులు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గాంధీ జయంతి రోజు చికెన్‌తో తయారు చేసిన బిర్యానీలు అమ్మకూడదని నిబంధన ఉన్న వాటిని అతిక్రమించి విక్రయిస్తున్న గ్రీన్ బకెట్ యజమానికి రూ. 2 వేలు, మురళి మెస్ యజమానికి రూ.2 వేలు, అన్నపూర్ణ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ యజమానికి రూ.1000 జరిమానా విధించారు. ఈ దాడుల్లో జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, లక్ష్మణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏరులై పారిన మద్యం

**తిరుమలగిరి 02 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలో సోమవారం నాడు మద్యం ఏరులై పారింది. సోమవారం అక్టోబర్ 2వ తేది అంటే గాంధీ జయంతి. గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం విక్రయించడం మద్యం సేవించడం వంటివి నిషేధం ఉన్నప్పటికి తిరుమలగిరి మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతున్నారు. గాంధీ జయంతి రోజు మద్యం విక్రయాలు జరుగుతున్నాయని సమాచారం ఇవ్వడానికి ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తడం లేదు. తిరుమలగిరి మండల కేంద్రంలో అక్రమంగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని ఎక్సైజ్ ఎస్ఐ మూర్తికి ఫోన్ చేయగా వస్తున్నామని చెప్పి రాకపోవడం శోచనీయం. అక్రమ మద్యం అమ్మకాలకు అధికారులే అండగా ఉన్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి మహానీయుల పుట్టినరోజులకైన అక్రమ మద్యం అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని ఈ మండల ప్రజలు కోరుతున్నారు.

## మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**కొండమల్లేపల్లి 02 ప్రభాతవార్త**

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రవి అన్నారు. సోమవారం మండలంలోని కోల్‌మంతల్‌పహాడ్ ఎక్స్ రోడ్డు దగ్గర విడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడిఎస్ ఆధ్వర్యంలో 20 మంది మహిళలకు 3 నెలల కుట్టు శిక్షణ నిర్వహించడంతో పాటు వారికి సబ్సిడిపై కుట్టు మిషన్లు అందజేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికంగా నిలబడాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విడిఎస్ సంస్థ అధికారులు ప్రవీణ్, బాష, మహిళలు పాల్గొన్నారు.

## ఫోటో ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలి

**నాగారం 02 ప్రభాతవార్త**

ఈ నెల 6,7,8 తేదిలలో హైదరాబాదులో జరిగే ఫోటో ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని ఫోటోగ్రఫీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం నాగారం మండల కేంద్రంలో ఫోటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఫోటోగ్రఫీ అనేది చెరిగిపోని ఒక మధుర జ్ఞాపకం లాంటిదని అన్నారు. ఫోటోగ్రఫీలో రోజురోజుకు కొత్తదనాన్ని నేర్చుకోవాలనే ఉద్దేశంతో ఫోటో లాంటి ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొదిల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి లాలు, నాగారం మండల అధ్యక్షుడు మహేష్, కోశాధికారి కృష్ణ, ఉపాధ్యక్షులు రమేష్, కార్యవర్గ సభ్యులు మురళి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ, శాస్త్రిల జయంతి

*నేరేడుచర్ల టౌన్ అక్టోబర్ 02 ప్రభాతవార్త*

వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మ గాంధీ, దివంగత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలామాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిరుపేదలకు చీరలు, దోవతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్‌రావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాల్వాయి రమేష్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గజ్జల కోటేశ్వరరావు, వాసవి వనితా క్లబ్‌ల కోశాధికారులు భాగ్యలక్ష్మి, అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్న వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల చైర్మెన్



సత్యనారాయణరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మత్స్య సహకార సంఘం చైర్మెన్ వీరయ్య, శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ సీతారాంరెడ్డి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు శ్రీనివాసరావు, రమేష్, సభ్యులు వెంకటేశ్వర్లు, కృపాకర్, నటరాజ్, సత్యనారాయణ, పరమేశం, ప్రసాద్, సత్యం, పెద వెంకటేశ్వర్లు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం స్పందించేది ఏఐవైఎఫ్

*హుజూర్‌నగర్ 02 ప్రభాతవార్త*

నేటి యువత నిఉద్యోగులు ఎదుర్కోంటున్న సమస్యలపై నిరంతరం స్పందించి ఆ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలు నిర్వహించేది ఒక్క ఏఐవైఎఫ్ సంఘం మాత్రమే అని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ హుజూర్‌నగర్ పట్టణ మహాసభ జక్కుల సందీప్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చేపూరి కొండలు మాట్లాడుతూ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాడు ఎన్నికల సమయంలో మాకు అధికారమిస్తే సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి యువకుల ఓట్లతోని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని విస్మరించడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలైన లాభాల్లో ఉన్నటువంటి ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ ఉక్కు పరిశ్రమలు రైల్వే లాంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ వ్యక్తులు అంబానీ అదానీలకు కట్టబెట్టిందని విమర్శించారు. నీళ్ల నిధులు నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో పూర్తిగా ఘోర వైఫల్యం చెందిందన్నారు. టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూపు-1 పరీక్షలను హైకోర్టు రెండుసార్లు రద్దు చేసిందంటే వీరి వైఫల్యం ఎంతగా ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవాలని అన్నారు. అనంతరం 14 మందితో ఏఐవైఎఫ్ హుజూర్‌నగర్ పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు.




అధ్యక్షులుగా చుక్క హరీష్, ఉపాధ్యక్షులుగా దొంతగాని మణి, ప్రధాన కార్యదర్శి జక్కుల సందీప్, సహాయ కార్యదర్శి చక్రాల నాగరాజుతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లావుల రమేష్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ హుజూర్‌నగర్ పట్టణంలో పేద మధ్య తరగతి వర్గాల ప్రజలు యువకులు నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యవర్గ జడ వెంకన్న, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కడారు మధు, ఏఐవైఎఫ్ కార్యవర్గ సభ్యులు కృష్ణ, సురేష్, శివ, అంజి, నాగరాజు, వీరబాబు, నవీన్, నాగేంద్రబాబు, భాష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీ కార్యాలయంలో గాంధీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కమిషనర్ దండు శ్రీను పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బత్తుల శ్రీను, కుదురుపాక శ్రీలత, పత్తేపురం సరిత, గిలకత్తుల ప్రియలత, కో ఆప్షన్ మెంబర్ యాకుబ్ పాష, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్, లయన్ సభ్యులు అయిత శ్రీనివాస్, ఆర్‌పి కాలియా, గుండా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.ఎంపిడిఓ కార్యాలయంలో : ఎంపిడిఓ



కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శిల్పిక, సోమన్న, ప్రతాప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.తహసీల్దార్ కార్యాలయంలో : తహసీల్దార్ కార్యాయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ కార్యాలయంలో : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మహాత్మ గాంధీ విగ్రహానికి మార్కెట్‌కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు టవల్స్ పంపిణీ

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*

అనునిత్యం తిరుమలగిరి మున్సిపాల్టీ పరిశుభ్రతకు, హరితహారానికి పాటుపడే మున్సిపల్ సిబ్బందికి టవల్స్ పంపిణీ చేయడం హర్షనీయమని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అసోషియేట్ అధ్యక్షులు కేతిరెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో గాంధీ



జయంతి సందర్భంగా దాత రహమాన్ అలీ టవల్స్ అందించారు. ఈ సందర్భంగా రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాల్టీ పారిశుద్ధ్య కార్మికులు వీధులు, మురికి కాలువలు శుభ్రం చేస్తూ ప్రజలు ఏలాంటి రోగాల బారిన పడకుండా చేస్తున్నారని ఒక రకంగా సమాజానికి సేవ చేస్తున్నారని చెప్పారు. సంఘం అధ్యక్షులు గొట్టిపర్తి సుదర్శన్‌రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కందుకూరి లక్ష్మయ్య,

# సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

*నాగారం 02 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో బహుజన ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్, గౌడుల ఆత్మీయ సమ్మేళన సభ, సేఫ్టీ మోకుల వాల్ పోస్టర్‌ను సోమవారం హైదరాబాదులోని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు



తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్కాపురి శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెలచ 5వ తేదిన మామిడిపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, చిత్తలూరి కృష్ణమూర్తి, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి




## ఘనంగా జాతిపిత గాంధీజీ జన్మదిన వేడుకలు

*తుంగతుర్తి 02 ప్రభాతవార్త*

జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం గాంధీ సత్యగ్రహం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాడి స్వాతంత్రం తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన ఎన్నుకున్న మార్గం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరు సత్యాగ్రహం మార్గాల్లో నడిచే అందరికి ఆదర్శంగా నిలబడాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్ సహకారంతో గ్రామపంచాయతీ వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటికొండ సీతయ్య, ఒరుగంటి సత్యనారాయణ, ఈగ నాగన్న, మాశెట్టి వెంకన్న, వాసవి వనితా క్లబ్ అధ్యక్షుడు బండారు వీణ వినయ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గాంధీజీ జన్మదినం యావత్ భారత జాతికి పండుగ దినం

*తుంగతుర్తి 02 ప్రభాతవార్త*

మహాత్ముడు భారత జాతిపిత గాంధీ జన్మదినం భారత జాతికి ఓ పండుగ రోజు అని ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు. మహాత్మ గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో బ్రిటిష్ వారిని భారతదేశం నుండి వెళ్లగొట్టి భారత జాతికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడని అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తుగా నేడు దేశ వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సన్మార్గంలో పయనించి దేశాభివృద్ధికి పాటు పడాలని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గ్రంథాలయ చైర్మెన్ గోపగాని శ్రీనివాస్, ఎపిఓ కృష్ణ, ఐకెపి సిసి యాదగిరి, టైపిస్టు దశరథతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులకు సన్మానం

*నేరేడుచర్ల టౌన్ అక్టోబర్ 02 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మ గాంధీ 154వ జయంతిని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



అనంతరం స్వాతంత్ర సమరయోధుడు పోరెడ్డి చిన్న జాన్‌రెడ్డి సతీమణి వెంకటమ్మను, పోరెడ్డి బుచ్చిరెడ్డి సతీమణి కాంతమ్మలను పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మెన్ బట్టు మధు, జోన్ చైర్మెన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి జిలకర రామస్వామి, కోశాధికారి రామకృష్ణ, మాజీ అధ్యక్షులు సీతారాంరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, క్రాంతికుమార్, శ్రీనివాసరావు, రామ్మోహన్‌రావు, సూర్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

**చండూరు,2సెప్టెంబర్,ప్రభాతవార్త:**

మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించిన ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరులోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా 2014నుండి 2018 వరకు ఉన్న కాలంలోనే మునుగోడు నియోజవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని ,మోసపూరిత మాటలతో వచ్చిన మాజి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేశారని అన్నారు.ఉప ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచానని , నాటినుండి మునుగోడు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నానని తెలిపారు.తనను గెలిపించిన ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నానన్నారు.ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తానని,ప్రజల ఆశీర్వాదం తనపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పల్లె



కళ్యాణి రవికుమార్, జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం, ఎంపిడివో యాకూబ్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటల వెంకన్న, మాజి ఎంపిపి తోకల వెంకన్న, గుర్రం వెంకట్‌రెడ్డి, ఎత్తపు మధుసూదన్‌రావు, ఉజ్జిని అనిల్‌రావు, చొప్పరివారిగూడెం సర్పంచ్ చొప్పరి అనురాధవెంకన్న,బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ఎంపిటిసి**

**మర్రిగూడ,2సెప్టెంబర్,ప్రభాతవార్త:**

మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన 20లక్షల ఎస్డీఎఫ్ నిధులతో మండలంలోని మేటి చందాపురం గ్రామ పంచాయతీలో అంతర్గత సిసి రోడ్ల సిసి రోడ్ల నిర్మాణాన్ని స్థానిక ఎంపిటిసి ఊరుపక్క సరితా నాగేష్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎంపిటిసి మాట్లాడుతూ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సిసి రోడ్ల నిర్మాణంతో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని భావించి గ్రామాభివృద్ధికోసం అంతర్గత సిసిరోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరుకు సహరించారని అన్నారు.ఈ సందర్భంగా ఎంపిటిసి ,గ్రామప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



లపంగి భిక్షం, ఐతగోని మారయ్య, పదం రవి, కుంభం జంగారెడ్డి, లపంగి దశరథ, అనంతల యాదయ్య, పదం సత్తయ్య, ఊరిపక్క చంద్రయ్య, గుల్లి యాదయ్య, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్లకు కనీస వేతనం ఇవ్వని ప్రభుత్వం

**నాంపల్లి,2సెప్టెంబర్,ప్రభాతవార్త:**



తమ కనీస హక్కుల సాధన కోసం గత ఎనిమిదిరోజులుగా ఆశావర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడంలేదని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. సోమవారం గాంధీజయంతి సందర్భంగా రాష్ట్ర కమిటి పిలుపుమేరకు నిరవధిక సమ్మె చేస్తున్న నాంపల్లి మండల ఆశావర్కర్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాత్మాగాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు.కరోనా సమయంలో తమ ప్రాణాలకు తెగించి పని చేసిన ఆశావర్కర్లకు ప్రభుత్వం కనీస వేతనం 18వేలు చెల్లించడంలేదని ఆవేధన వ్యక్తం చేశారు.కనీస వేతనం చెల్లించేవరకు ఆశావర్కర్ల సమ్మె ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలోఆశావర్కర్ల యూనియన్ సిఐటియు మండల శాఖ అధ్యక్షురాలు రమావత్ కవిత, ఉపాధ్యక్షురాలు ఎదుళ్ల కవిత, ప్రధాన కార్యదర్శి మెగావత్ కవిత, జిల్లా కమిటి సభ్యురాలు కోరె లలిత, మమత, జ్యోతి,యాదమ్మ, శోభ,తదితరులు పాల్గొన్నారు.

# జనగాంలో జీవాల పంపిణీ

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 2 పభాతవార్త**

నారాయణపురం మండలం జనగాం గ్రామ పరిధిలోని ఆరెగూడెంలోని శ్రీ మల్లికార్జున గొర్రెల ప్రాథమిక పెంపకం దారుల సహకార సంగం అద్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్ ఆద్వర్యంలో సోమవారం ప్రభుత్వం మంజూరు చేసిన జీవాలను పంపిణీ చేశారు. ఈ కార ్యక్రమంలో సర్పంచు కురుమిద్దె కళమ్మ నాగరాజు, ఉప సర్పంచు వంగూరి శ్రీశైలం యాదవ్, పశువైద్య అది కారి డా॥అభినవ్, సైదులు, మోత్య, కుట్ల రాములు, వంగూరి మల్లయ్య, బచ్చునగోని రాములు, బక్కతట్ల వెంకటేశం, యాదయ్య తదితరులున్నారు.



# ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

**బీబీనగర్, అక్టోబర్ 2 పభాతవార్త**



ప్రతి ఇంటికి వివిధ సంక్షేమ పథకాలను అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాయరావుపేట, జమీలాపేట, జియాపల్లి, జియాపల్లితండా, బీబీనగర్ తదితర గ్రామాల్లో సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువలు, ఓపెన్ జిమ్, కమ్యూనిటి హాల్ భవనాల నిర్మాణ పనులకు ఆయన సోమవారం ప్రారంభించారు. రాయరావుపటే గ్రామంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించేంత వరకు నిరంతరం పాటుపడతామన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను, సంక్షేమ పథ కాలను అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగు తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రాచరమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, సర్పంచు బొర్ర సంతోష రమేష్, కొమ్మిడి ప్రేమలత సుభాష్‌రెడ్డి, మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 2 పభాతవార్త**


మహాత్మాగాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని అల్లందేవిచెర్వు గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన అనంతరం శ్రమదానం నిర్వహించారు. గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మాచారి, వార్డు సభ్యులు వంటల గణేష్, ముక్కెర్ల స్వామి, గుండు జయమ్మ, సుర్వి అండాలు, శంకరయ్య, రమేస్, లావణ్య, ప్రేమలత, నర్సింహా, యాదగిరి, అంజయ్య, వెంకటయ్య, వెంకటేశం, నాగేష్, గాలయ్య, భిక్షపతి తదితరులున్నారు.




# మీడియా చట్టాన్ని అమలు చేయాలి

**అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టుల వినతిపత్రం**

**మర్రిగూడ,2సెప్టెంబర్,ప్రభాతవార్త:**



మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, కమీషన్ ఏర్పాటుచేయాలని మర్రిగూడ మండల జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, బస్,రైల్వేపాస్‌లు, ఇంటి స్థలాలు తదితర సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ జర్నలిస్టులు ఆకుల రఘు రామయ్య, కుక్కుడపు ముత్యాలు గౌడ్, మహేశ్వరం సతీష్, గుణగంటి యాదయ్య, ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు ముందస్తు అరెస్ట్

**చండూరు/గట్టుప్పల,2సెప్టెంబర్,ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లాలో మంత్రి కెటిఆర్ పర్యట సందర్భంగా గట్టుప్పల మండల కాంగ్రెస్ నాయకులను,యూత్ కాంగ్రెస్ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు నల్లవెల్లి కృష్ణయ్య, గట్టుపపల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దగాని నరేందర్, టౌన్ అధ్యక్షుడు భీమగాని శివ, టౌన్ కోశాధికారి పగిళ్ల గణేష్,తదితరులు ఉన్నారు.

# ఘనంగా గాంధీజయంతి వేడుకలు

**చండూరు,2సెప్టెంబర్,ప్రభాతవార్త:**



మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా సోమవారం చండూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేపల్లి బాస్కర్ సాగర్ ఆధ్వర్యంలో మహాత్మునికి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహింసా మర్గంలో సత్యా గ్రహమే ఆయుధంగా కోట్లాది మంది భారతీ యులకు స్వేఛ్ఛా స్వాతంత్ర్యాలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియు మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మహ్మద్ రఫీ, ఎస్సీ సెల్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు ఇరిగి శంకర్, బిసి సెల్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులుగండూరి నరసింహ ముదిరాజ్ , మున్సిపల్ సీనియర్ నాయకులు ఎరుకల శ్రీనివాస్, ఇడికుడ నరేందర్, గుంటి మధు, కలెట్ల నాగరాజు,మొండికత్తి నరసింహ, వర్కల యాదయ్య, వేంపాటి సంతోష్, ఏల శీను, విజయ్‌కుమార్; కల్లెట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కడుపునిండా సంక్షేమం..కంటిముందే అభివృద్ధి





మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట పట్టణంలో సోమవారం ఆయన పలు అభివృద్ధి పనులలో పాల్గొన్నారు. పాత కలెక్టరేట్ భవనంలో ఐటి హబ్‌ను ప్రారంభించారు. 804 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల పత్రాలను పంపిణీ చేశారు. 118 కోట్లతో నిర్మించిన ఎస్‌టిపి ప్లాంట్, నాలుగు కోట్లతో నిర్మించిన మున్సిపల్ కాంప్లెక్స్ భవనాలను ప్రారంభించారు. మహిళా కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. 316 కోట్లతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు, నాలుగున్నర కోట్లతో చేపట్టిన వాటర్ పైపులైన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 520 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఆయ పాల్గొని అనంతరం మాట్లాడుతూ సూర్యాపేటలో మిగిలిపోయిన పనులు ఏమైనా ఉన్నాయా అని మంత్రి జగదీష్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పది సంవత్సరాల కాలంలో సూర్యాపేట నియోజకవర్గం, పట్టణం అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచిందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, రైతుబంధు, బిసి కులాలకు ఆర్థిక సహాయం, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ తదితర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 60 ఏండ్లలోసాధించని అభివృద్ధి కేవలం దశాబ్ద కాలంలో చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కిందన్నారు. పుట్‌పాత్‌లపై చెప్పులు కుట్టుకునే దళితలను గుర్తించి మంత్రి జగదీష్‌రెడ్డి వారికి దళితబంధు కింద రూ.10 లక్షలు ఆర్థిక సహాయం చేయించారని రత్నమ్మ అనే మహిళ సభాముఖంగా తెలియచేశారు. దీంతో మంత్రి కెటిఆర్ జగదీష్‌రెడ్డిపై ప్రశంసల వర్షం కరిపించారు. పట్టణంలో రహదారి విస్తరణలో భాగంగా 22 మంది దుకాణాలను కోల్పోయారు. వారికి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో దుకాణాలను ఏర్పాటు చేయించడం పట్ల వారు హర్షం ప్రకటించారు. మంత్రి జగదీష్‌రెడ్డి సేవాతత్పరతను అభినందించారు. మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ రూ.25 కోట్లతో పట్టణంలో రహదారులను విస్తరించుకున్నట్లు ప్రస్తుతం రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోయిందన్నారు. ఎస్‌టిపి ప్లాంట్ దేశంలో ఎక్కడా లేదని ఆ ఘనత సూర్యాపేటకే దక్కిందన్నారు. పట్టణంలో సద్దుల చెరువు మాదిరిగా పుల్లారెడ్డి చెర్వును మార్చేందుకు మంత్రి కెటిఆర్ నిధులు మంజూరు చేయించాలని జగదీష్‌రెడ్డి కోరగా 30 కోట్లు మంజూరు మంత్రి కెటిఆర్ మంజూరుకు హామీ ఇచ్చారు. లక్ష్మి టాకీసు నుంచి జమ్మిగడ్డ వరకు రహదారి విస్తరణకు ఈ నిధులనే కేటాయిస్తామని పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణం ఘననీయమైన అభివృద్ధి సాధించడం వెనుక ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారం మంత్రి జగదీష్‌రెడ్డి కృషి ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ ప్రియాంక, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణమ్మ, ఎమ్మెల్యేలు , ఎంఎల్‌సిలు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. సూర్యాపేటలో మంత్రి కెటిఆర్ హెలిక్యాప్టర్ దిగగానే జగదీష్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొన్నారు. పట్టణ వీధుల్లో భారీ ర్యాలీ చేపట్టారు.






# రాష్ట్రంలో 75 ఎమ్మెల్యే స్థానాలు కాంగ్రెస్ కైవసం

## - పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**మేళ్ళచెరువు అక్టోబర్ 2 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ మండలస్తాయి సమావేశంలో పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమకుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో 75 ఎంఎల్‌ఏ స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధులు గెలుస్తారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తాము ఎంఎల్‌ఏగా 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తామని అన్నారు. రాబోయే 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 5 రాష్ట్రాలలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారీ స్థాయిలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్ధులు గెలుస్తారని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి సీటులో కూర్చోవడం ఖాయమన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లుకు కాం గ్రెస్ పార్టీ, ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు పలికిందని, మహిళ రిజర్వేషన్ బిల్లును వెంటనే అమల్లోకి తీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను, కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ పాలనను తీవ్రంగా విమర్శించి దుయ్యబట్టారు. కేంద్రం లో, రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని విమర్శించారు. కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఐకమత్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. వివిధ పార్టీల నుండి గజ్జల శంకరరెడ్డి, అన్నెపంగు అబ్బాస్‌తోపాటు 50 కుటుంబాల కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారందరికీ ఉత్తమ్ చేతుల మీదుగా కాంగ్రెస్ కండువాలను కప్పారు. ఈ సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి గోవిందరెడ్డి, గాయం గోపిరెడ్డి, శెట్టి రామచంద్రరావు, కాకునూరు భాస్కర్‌రెడ్డి, ఇరిగెల రామకృష్ణరెడ్డి, బుస్సా రామారావు, ముడెం శ్రీనివాసరెడ్డి, వెంకటరాంరెడ్డి, బారెడ్డి వెంకటరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాత్ముని ఆశయాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



**భువనగిరి, ప్రభాతవార్త :** మహాత్ముని ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహాత్ముని చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సత్యగ్రహమే ఆయుధంగా, అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సముపార్జ చేసిన మహానీయుడు మహాత్మగాంధీ అని, వారి ఆశయాలను, ఆదర్శఆలను అందరూ స్ఫూర్తిగా తీసుకుని వారు చూపిన మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, రోడ్ల భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ శంకరయ్య, సామాజిక కార్యకర్తల బంటు రామచంద్రయ్య, కండారి వెంకటేష్, అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

# ఎన్నికల్లో భాగంగా ఐటి విధానంపై అవగాహన కలిగి ఉండాలి: కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఐటి విధానంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్వోలు, ఏఆర్‌వోలు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాటా ఎంట్రీ విధానంలో ఎక్కడా తప్పులకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. ఒకటికి రెండుసార్లు ఆర్‌ఓలు ప్రతిది చెక్ చేసుకోవాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఐటి విధానంపై ఆర్‌ఓలు, ఏఆర్‌వోలు పూర్తిగా అవగాహన కలిగి అన్ని విషయాలను తెలుసుకొని కంప్యూటర్ ఆపరేటర్ల చేత పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం పోల్ ప్రిపరేషన్ పై చర్చించారు. ఎన్నికల సంఘం సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు వస్తాయి. వచ్చిన వాటిపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటరన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా పోలింగ్ బూత్ వివరాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు అనుమతులు మొదలగు వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించి శిక్షణలో పాల్గొన్న వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, హేమంత్ కేశవ్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

